అనుదినం... జనస్వరం
ఉమ్మడి ఆదిలాబాద్
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచిక
12 పేజీలు | గురువారం 15 ఆగస్టు 2024 | www.navatelangana.com

- పథకాలు అందుతున్నా..అనేక రంగాల్లో వెనుకడుగు
- వనరులు పుష్కలంగా ఉన్నా కనిపించని పరిశ్రమలు
- ఉపాధి, ఉద్యోగాలు లభించక నిరాశలో యువతరం
- ప్రభుత్వాలు దృష్టిసారిస్తేనే ఉమ్మడి జిల్లావాసులకు మేలు

సంక్షేమం బాగుంది..అభివృద్ధి కొంతుంది..!




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పేరు చెప్పగానే..ముందుగా గుర్తొచ్చేది అడవులు. పచ్చని అందాలతో కనువిందు చేసే సుందర దృశ్యాలు కళ్ల ముందు సాక్షాత్కరిస్తాయి. ఇక్కడ అపారమైన వన సంపదతో పాటు వివిధ రకాల ఖనిజ సంపదతో పుష్కలమైన వనరులు ఉన్నాయి. కానీ వాటిని వినియోగించుకోవడంలో ప్రభుత్వాలు అలసత్వం ప్రదర్శిస్తున్నాయి. ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నా.. వివిధ రంగాల్లో అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగడం లేదు. అవసరమైన పరిశ్రమలు లేకపోవడంతో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించడం లేదు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మైదాన ప్రాంతాల్లో రవాణా వ్యవస్థ గతం కంటే మెరుగుపడినా.. ఏజెన్సీలో మాత్రం నడవడానికి ఇంకా మార్గం లేని పరిస్థితి కనిపిస్తోంది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 78ఏండ్లు గడుస్తున్నా ప్రజల జీవన ప్రమాణాల్లో మెరుగైన పరిస్థితులు కనిపించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను విభిన్న భాషల ప్రాంతంగానూ భావిస్తుంటారు. జిల్లా విస్తీర్ణం విశాలంగా ఉండటం.. పొరుగునే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు ఉండటంతో పాటు ఇక్కడ వివిధ రకాల భాషలు మాట్లాడేవారు జీవనం సాగిస్తుంటారు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తుంటారు. దట్టమైన అటవీ సంపదతో ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అనేక సమస్యలు వేధిస్తున్నాయి. ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తప్పితే..అభివృద్ధి ఫలాలు మాత్రం అంతగా అందడం లేదు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు తాజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతోంది. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, రైతుభరోసా, రైతుబీమా, పింఛన్లు వంటి పథకాలతో పాటు ఆరు గ్యారెంటీల్లో భాగంగా మిగతా..10లో...







స్వాతంత్య్రోద్యమంలో బీబ్రా ప్రస్థానం

- గతమెంతో ఘనం.. నేడు కళావిహీనం
- ఆదరణ లేక మరుగున పడుతున్న చరిత్ర
- నేటికీ సజీవ సాక్ష్యంగా నిలుస్తున్న వైనం
- తొలి జెండా ఇక్కడే ఆవిష్కరణ

నవతెలంగాణ-దహెగాం

రాష్ట్రంలోని అతి మారుమూల జిల్లా కుమురం భీం-ఆసిఫాబాద్. పోరాటాల ఖిల్లాగా పేరుగాంచిన జిల్లాలో మహారాష్ట్ర సరిహద్దున పెద్దవాగు, ప్రాణహితలే సరిహద్దుగా..పచ్చని పైర్ల మధ్య కళకళలాడే దహెగాం మండలంలోని అతిచిన్న గ్రామం బీబ్రా. ఈ గ్రామానికి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉన్న ఆదరణ లేక నేడు బాహ్య ప్రపంచానికి తెలియకుండా పోతోంది.


బీబ్రా గ్రామంలోని జెంబి గద్దె

పోరాటాలకు పుట్టినిల్లు...

యావత్ భారతదేశానికి 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ భారత భూభాగంలో ఒకటైన హైదరాబాద్ రాష్ట్రం మాత్రం నిజాం సర్కార్ ఆధీనంలో ఉండడంతో స్వేచ్ఛను పొందలేకపోయారు. కానీ భారత స్వాతంత్ర్యోధ్యమ కాలంలో బీబ్రా గ్రామంలో నిజాం పోలీస్‌స్టేషన్ ఉన్నప్పటికీ గ్రామానికి చెందిన బండ మల్లయ్య, గాండ్ల బాపు, తంగడిపెల్లి జగ్గయ్య, తనుకు చంద్రయ్య, నాయికిని బీమయ్యతో పాటు మరికొందరు గ్రామస్తులు ఒకవైపు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతూనే మరోవైపు స్వాతంత్ర్యోధ్యమంలో చురుకైన పాత్రను పోషించారు.

అర్ధరాత్రి జెండా ఆవిష్కరణ...

భారతదేశానికి ఆగస్టు 14 అర్ధరాత్రి స్వాతంత్ర్య రాగానే స్థానిక నిజాం పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందింది. దీంతో స్థానిక స్వాతంత్రోధ్యమకారుడు బండ్ల మల్లయ్య ఇంటి వద్ద గ్రామం నడిబొడ్డున అప్పటికప్పుడు జెండా గద్దెను నిర్మించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అప్పటి నుండి నేటి వరకు కూడా అదే చోట గ్రామంలో మొట్టమొదట(ఆగస్టు 15, జనవరి 26)న జెండాను ఆవిష్కరించిన తర్వాతనే వేరే చోట్లలో జెండాను ఆవిష్కరించడం ఈ గ్రామ ఆనవాయితీగా వస్తుంది. అలాగే ఈ జాతీయ జెండాను మొదటగా బండ్ల మల్లయ్య ఆవిష్కరించగా నేడు ఆయన కుమారుడు బండ సుదర్శన్(వామన్) ఆవిష్కరిస్తుండడం గమనార్హం.

సజీవ సాక్ష్యాలు...

బీబ్రా గ్రామంలో నిజాం కాలంలో నిర్మించిన పోలీస్‌స్టేషన్ పెద్దవాగు ఒడ్డున విశాల ప్రదేశంలో


దహెగాం మండలంలోని బీబ్రా గ్రామం ఇదే

నిర్మించారు. దీని నిర్మాణంలో ఇటుకలు, ఇనుప పట్టీలు, పెద్దపెద్ద రాళ్లతో పాటు డంగు సున్నంతో నిర్మించడంతో నేటికి దీని నిర్మాణం చెక్కు చెదరకుండా ఉంది. పెద్దవాగు వరదల కారణంగా దీనిని వేరే చోటికి మార్చినప్పటికీ మండల వ్యవస్థ ఏర్పడ్డాక దీనిని దహెగాంకు తరలించారు. అలాగే జాతీయ జెండా గద్దె, వినియోగించిన కర్ర కూడా నేటికి సజీవ సాక్ష్యాలుగా చరిత్రను గుర్తు చేస్తున్నాయి.

గతమెంతో ఘనం...నేడు కళావిహీనం...

గతమెంతో ఘనంగా దేశ చరిత్రపుటల్లో తనకంటూ ఓ పేరును లిఖించుకున్న బీబ్రా గ్రామం నేడు కళావిహీనంగా తయారైంది. బీబ్రా గ్రామంలో ఉన్న పోలీస్‌స్టేషన్ నేటి దహెగాం, భీమిని, కన్నెపల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్ తదితర మండలాలకు చెందిన సుమారు 100పై చిలుకు గ్రామాలు ఈ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉండేవి. అంతేకాకుండా గ్రామంలో మార్వాడీలు, వైశ్యులు పెద్ద మొత్తంలో వస్త్ర, వ్యాపార రంగాలలో ఉండడంతో గ్రామం విశాలంగా ఉండి గ్రామంలో వారసంత కూడా ఉండేది. దీంతో ఎలాంటి అవసరాలకైనా బీబ్రా గ్రామానికి నిత్యం చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన వందలాది మంది వివిధ పనుల నిమిత్తం గ్రామానికి వస్తూ, పోతూ ఉండేవారు. దీంతో గ్రామం వ్యాపార కేంద్రంగా పేరుగాంచింది. ఉదాహరణకు చెప్పాలంటే కాగజ్‌నగర్ పట్టణ శివారులో పెద్దవాగు రైల్వే వంతెనకు కూడా బీబ్రా బ్రిడ్జిగానే నేటికి చరిత్రలో లిఖించబడిందంటే గ్రామ ఘన కీర్తిని గమనించవచ్చు. ఇంతటి ఘనమైన చరిత్ర ఉన్న బీబ్రా చరిత్ర నేడు ఆదరణ కరువై చరిత్ర పేజీలు చెదలుపట్టి పోతున్నాయి.

ప్రజా సమస్యలు పత్రికలు ఎలుగెత్తి చాటాలి

- టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందురావ్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సామాజిక మాధ్యమాలు పుట్టగొడుగుల్లా వచ్చి పడడంతో వాటిలో వచ్చే కథనాలు నిజమా అబద్ధమా తెలుసుకోవడం కూడా ఇబ్బందిగా మారుతుంది. వచ్చిన సమాచారం సరైనది కాకపోయినప్పటికీ వివిధ గ్రూపులలో పంపడంతో నిజమనే భావనలోకి ప్రజలు వస్తున్నారు. ఇటువంటి సందర్భంలో సమాజంలోని సమస్యలు నిజాలు మాత్రమే తెలియజేసే ప్రింట్ మీడియా పత్రికలు సమాజానికి ఎంతో అవసరం. అటువంటి పనిని చేస్తూ నవతెలంగాణ అవతరించి తొమ్మిదవ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న టీఎస్ యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోయం ఇందురావ్ పత్రికకు శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు. సమాజంలోని తప్పొప్పులను కనులకు కట్టినట్లు చూపే గొప్ప మాధ్యమం పత్రికలు అన్నారు. పత్రికలు ఎప్పుడు కూడా బూర్జువా పార్టీలకు, నాయకులకు అండగా ఉండకూడదని, పేద మధ్య తరగతి ప్రజల సమస్యలకు బాసటగా నిలవాలన్నారు. సమాజంలోని ఎంతోమంది కూడు, గూడు, గుడ్డ లేక ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వాటిని ఎలుగెత్తి చాటాలని తెలిపారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ పూర్తిస్థాయిలో పేదరికం పోగొట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో చిత్తశుద్ధితో వ్యవహరించి ప్రజలను పేదరికం నుండి దూరం చేసేలా కృషి చేయాలన్నారు . ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయడమే తమ లక్ష్యమన్నారు. తమ సంఘం అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే మూడు సూత్రాలపై ఏర్పడిందన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై పోరాటంతో పాటు, సామాజిక సేవలో కూడా ముందుంటుందని తెలిపారు. సంఘం ఏర్పాటు నుంచి ఉపాధ్యాయ, విద్య రంగ సమస్యలే ప్రధాన ఏజెండాగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ క్రమంలో అనేక విజయాలు సాధించామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వాల పరంగా రావాల్సిన వాటిని సాధించేల కృషి చేస్తామన్నారు.సామాజిక మాధ్యమాలతో పత్రికలు కొత్త ఇబ్బంది పడుతున్నప్పటికీ నిజాలు వెలికి తీయడంలో ఎంతో దోహదపడుతున్నాయన్నారు. కార్మిక, కర్షక వర్గాల సమస్యలు ఎలుగెత్తి చాటే నవతెలంగాణకు శుభాకాంక్షలు తెలిపారు.



సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు

- జిల్లా వైద్యాధికారి తుకారాం భట్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతుల్లో విద్య ఎంత ప్రధానమైనదో అంతకంటే ప్రధానమైనది వైద్యం. అనునిత్యం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు వారి రోగాలు నయం చేసే విధంగా ప్రయత్నాలు చేస్తూనే, వారి బాగోగులు నిరంతరం పర్యవేక్షించడం వైద్య సిబ్బంది చేసే గొప్ప పని. కరోనా వైరస్ విజృంభించిన సమయంలో వారు చేసిన సేవలు వెలకట్టలేనివి అనే విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. ఈ సందర్భంగా కుమురం భీం జిల్లా లాంటి వెనుకబడిన జిల్లాలో ఓవైపు ఖాళీలు, మరోవైపు మౌలిక వసతులు వేధిస్తున్న వేళ వైద్య సేవలు అందించడం అంటే కత్తి మీద సాము లాంటిది. అటువంటి వృత్తిని కూడా చాకచక్యంగా చేస్తూ గిరి పుత్రులకు వైద్య సేవలు అందిస్తున్న జిల్లా వైద్యాధికారి తుకారం భట్ నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా మాట్లాడారు. ప్రజా సమస్యలు వెలికితీయడంలో పత్రికల పాత్ర ఎంతో ఉంటుందన్నారు. జిల్లాలో సీజనల్ వ్యాధుల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక, కమ్యూనిటీ, పట్టణ, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు మొత్తం 122 ఉండగా వాటి పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణపై ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పరిశుభ్రత పాటించాలని ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వ లేకుండా చూడాలన్నారు. జ్వర పీడితులను గుర్తించడానికి గ్రామాల వారిగా వైద్య క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా కౌటాల మండలం గుండాయిపేటలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్లు, దీనిలో సాధారణ జ్వరం లక్షణాలున్న 80 మందిని గుర్తించినట్లు వివరించారు. గిరిజన ప్రాంతాల్లో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంటింటికి సర్వే చేసి రెండు మూడు సంవత్సరాల నుండి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి అవసరమైన సేవలు అందిస్తున్నామన్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడంతో పాటు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా వారికి అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సబ్ సెంటర్లలో సూపర్‌వైజర్‌లను ఇన్‌చార్జిలుగా ఉంచడంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెడికల్ ఆ ఎ.ీ స ్ ం ్ల న ు నియమించామన్నారు. జిల్లాలోని 74 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో ప్రత్యేక సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న ఖాళీలతో పాటు ఇతర జిల్లాల నుండి వైద్యాధికారులు రావడానికి సిద్ధంగా లేకపోవడంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. గర్భిణీలకు సంబంధించిన రిజిస్టర్లు నిర్వహించేలా ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలను సిద్ధం చేశామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు మెరుగుపరచడానికి ఎప్పటికప్పుడు ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నానని, ఏదైనా లోపాలు ఉంటే సిబ్బందికి చెప్పి సవరించేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు వివరించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం అని తెలిపారు. వైద్యం బాగుంటేనే ఆరోగ్య అభివృద్ధి జరిగి విద్య కూడా అభివృద్ధి చెందతుందన్నారు. ప్రజా ప్రతినిధులు ఆ దిశగా చర్యలు తీసుకొని ఖాళీలు భర్తీ చేయాలని కోరారు. జిల్లాలోని ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలతో పాటు నవతెలంగాణకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
Jakkula Mangamani
SUHASINI FIRST AID CENTRE - SUNKIDI, Mdl TALAMADUGU

నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
Sachin kamble RMP
SAYUKTA FIRST AID CENTRE - TALAMADUGU

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి - ఆదిలాబాద్

SRI SATYASAI VIDYA NIKETAN
DAY & RESIDENTIAL
New Housing Board Colony, KCB Garden Road, Agraza Township, Adilabad.
Ph : 77949 52842, 91546 39407.


స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

G. Swamy
Correspondent/Principal.
9949282564


నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ మరియు
DEVIDAS
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
SRI HARI CLINIC - KUCHLAPUR, Mdl TALAMADUGU

నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ASHOK SINGH RMP
BALAJI CLINIC FIRST AID CENTRE - SUNKIDI, Mdl TALAMADUGU

నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
రాయల్ స్టోన్ క్రషర్ - ఇచ్చోడ

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో..
ఉషోదయాన్ని నింపుతూ...
అనుదినం జన స్వరంగా
తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ...
పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి....
RAGAVENDRA'S
LITTLE HANS
E/M HIGH SCHOOL
KARIMALA
JUNIOR COLLEGE
PONKAL, M: JANNARAM

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
సాబ్లే రమేష్
మాజీ ఎంపిటిసి
సిరికొండ, జి॥ ఆదిలాబాద్

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

తొడసం నాగోరావ్
మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్-ఇంద్రవెల్లి
మం॥ నార్నూర్, జి॥ ఆదిలాబాద్

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
జైనథ్ మండల ప్రజలకు, రైతులకు, సంఘ సభ్యులకు,
ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

బాలురి గోవర్ధన్ రెడ్డి
అధ్యక్షులు
కోరెడ్డి ఆనంద్‌రావు
ఉపాధ్యక్షులు
గంగన్న
కార్యదర్శి
డైరెక్టర్లు: జక్కుల అడెల్లు, మెడిపట్ల మల్లమ్మ, మెస్రం మోతిరాం, కె. శ్రీనివాస్‌రెడ్డి, కోరెడ్డి వెంకటేష్
రోకండ్ల కరుణాకర్, పి. హరినివాస్‌రెడ్డి, నిమ్మల రమేష్‌రెడ్డి, ముస్కు రమ, ఎన్. రాంచందర్‌రెడ్డి
ఎలాల్ వెంకట్‌రెడ్డి, మరియు సిబ్బంది ఎం. సుశీల్‌కుమార్, కె. ప్రశాంత్‌కుమార్, ఎన్. దనియాల్
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం. లి. - మం॥ జైనథ్

తిరుమలేశ్వర్
ఏఓ - తిర్యాణి
నవతెలంగాణ 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
వినోద్‌కుమార్
ఏఈఓ - తిర్యాణి
ముత్తన్న
ఏఈఓ - మాణిక్యాపూర్
సాగర్
ఏఈఓ - పంగిడిమాదర
శ్రావణ్
ఏఈఓ - గిన్నెదరి
ఆదిత్య
ఏఈఓ - మంగి


మెస్రం పరమేశ్వర్
చైర్మన్
సంతోష్ గౌడ్
కార్యదర్శి
ఆదిలాబాద్ మండల ప్రజలకు,
రైతులకు, సంఘ సభ్యులకు,
ప్రజా ప్రతినిధులకు, అధికారులకు,
శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
డైరెక్టర్లు: మంచాల పోతన్న, భూతం శ్రీనివాస్, తోన్పుల కాంతారావ్, రాథోడ్ హీరాబాయి,
మరప రాంచందర్, రాథోడ్ వికాస్, పూదరి గంగన్న, కుర్ర శ్రీనివాస్, కొత్వాల్ అశోక్,
దుబె సంజయ్‌కుమార్, కెతిరెడ్డి దామోదర్‌రెడ్డి, కదదరపు ప్రేమల మరియు సంఘం సిబ్బంది.
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం. లి. - మం॥ ఆదిలాబాద్ రూరల్

తలమడుగు మండల ప్రజలకు, రైతులకు, సంఘ సభ్యులకు,
ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

యెల్మ శ్రీనివాస్‌రెడ్డి
చైర్మన్
నైతం ధర్మన్న
ఉపాధ్యక్షుడు
సుష్టపు రాజు
ఇంచార్జీ కార్యదర్శి
డైరెక్టర్లు: సోమ రాంరెడ్డి, గడుగు పోచ్చన్న, తూము అమృత్‌రావ్, భూరుగు స్వామి,
మచ్చర్ల భూమన్న, గొడం సంభు, కస్తూరి పెద్ద భూమన్న, ఆత్రం లక్ష్మీబాయి,
పెందూర్ బాపురావ్, ఆత్రం మల్కు, సిబ్బంది జి.గంగయ్య మరియు రాంచంధర్.
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం. లి. - గ్రా॥ ఝరి, మం॥ తలమడుగు

మాదకద్రవ్య రహిత జిల్లాగా చేయడమే లక్ష్యం

• ఎస్పీ డీవీ. శ్రీనివాసరావు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మాదకద్రవ్య రహిత జిల్లాగా కుమురం భీం-ఆసిఫాబాద్ జిల్లాను తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ఎస్పీ డీవీ. శ్రీనివాసరావు తెలిపారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రతినిధితో ఆయన మాట్లాడారు. జిల్లాలో పోలీసులతో ప్రజా సంబంధాల మెరుగుపరచడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. యువత మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించడంతో పాటు వాటిని నివారణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గంజాయి, మట్కా, గుడుంబా లాంటివి నివారించడానికి జిల్లాలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్‌లు పెరుగుతున్నాయని వాటి నివారణ కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం డీఎస్పీ ప్రత్యేకంగా ఉన్నాడని వివరించారు. ఇప్పటికే వివిధ కార్యక్రమాలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించినప్పటికీ, ప్రజలకు పెద్ద ఎత్తున వీటి వివరాలను తెలియజేయడానికి ఆగస్టు 16న జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్‌లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లు గుర్తిస్తే మూడు గంటల్లోపు 1930కు ఫోన్ చేస్తే డబ్బులు పోకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. రిజర్వ్ బ్యాంక్ సహకారంతో బ్యాంక్ అకౌంట్లకు సంబంధించి సైబర్ క్రైమ్స్ తగ్గించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. జిల్లాలో పశువుల అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతున్నట్లు వివరించారు. ఎవరైనా పశువులను రవాణా చేయాలంటే తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రం ఉండాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజల ఆర్థిక అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారి ఆర్థిక అభివృద్ధికి అవసరమైన వివిధ రకాల పనిముట్లను అందజేసే ప్రయత్నాలు సాగిస్తున్నామని, ఇదే సందర్భంలో గతంలో పనిచేసిన జిల్లా అధికారులు పలు ప్రాంతాల్లో ఇచ్చిన వివిధ రకాల వస్తువులు పనిచేయకుండా ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. వాటిని కూడా పనిచేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. అవినీతి ఏ రూపంలో ఉన్న సహించేది లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే దీనికి సంబంధించి జిల్లాలోని పలు అధికారులపై చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ కష్టాలు తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఇప్పటికే ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సిబ్బందిని గస్తీ ఏర్పాటు చేసినట్లు వివరించారు. జిల్లా కేంద్రంలోని రహదారులపై ఉన్న పండ్ల బండ్లకు సంబంధించి అవసరమైన స్థలం దొరికితే అక్కడికి మార్చే ప్రయత్నం చేస్తామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం రానున్న రోజుల్లో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌లలో ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలతో సంబంధాలు పెంచుకునే ఉద్దేశంలో భాగంగా కమ్యూనిటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అవి సత్ఫాలితాలు ఇస్తున్నాయన్నారు. ఇతర జిల్లాలతో పోలిస్తే జిల్లాలోని ప్రజలు ఎంతో అమాయకమైన వారిని వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలోని అక్రమాలపై ఉక్కు పాదం మోపే సందర్భంలో ఇప్పటికే వివిధ మండలాల్లో పది గంజాయి కేసులు నమోదు చేసి 8 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 16 గుడుంబా కేసుల్లో 220 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నామని వివరించారు. మహిళల రక్షణ కోసం షీ టీం ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 25 సైబర్ నేరాల అవగాహన కార్యక్రమాలు, సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా జిల్లాలో ఇప్పటివరకు పోగొట్టుకున్న 30 సెల్ ఫోన్‌లను తిరిగి బాధితులకు అప్పగించామన్నారు. అక్రమంగా ఇతర ప్రాంతాలకు రవాణా అవుతున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకొని 20 కేసులు నమోదు చేశామన్నారు. జిల్లాలో ఏ విధమైన అక్రమాలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో పనిచేయడం సంతోషంగా ఉందని, జిల్లాలోని ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, నవతెలంగాణ కు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



గుడుంబాను రూపుమాపేందుకు నిరంతర కృషి

• ఎక్సైజ్ సీఐ దీపక్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రస్తుతం పెరుగుతున్న కల్తీలతో ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. ప్రభుత్వం మద్యం దుకాణాలకు అనుమతులు ఇస్తూ, కల్తీ మధ్య నివారణ కోసం గుడుంబా రహిత రాష్ట్రం కృషి చేస్తుంది. ఈ క్రమంలో మారుమూల జిల్లా అయిన కుమురం భీం జిల్లా ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలో గుడుంబా నివారించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చెబుతున్న అసిఫాబాద్ ఎక్సైజ్ సీఐ దీపక్ నవ తెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా మాట్లాడారు. డివిజన్ పరిధిలో మొత్తం ఎనిమిది మండలాలు ఉండగా ఇద్దరు ఎస్ఐల కేటాయింపు ఉందన్నారు దీనిలో ఒక ఎస్ఐ మాత్రమే పనిచేస్తుండగా, ఇంకొక ఎస్సై పోస్ట్ ఖాళీగా ఉందని తెలిపారు. ఇద్దరు హెడ్ కానిస్టేబుల్ తో పాటు 13 మంది కానిస్టేబుళ్లు పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో గుడుంబా నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ఎప్పటికప్పుడు దాడులు చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో ఉన్న మండలాల్లో ఎక్కువగా గిరిజన మండలాలు ఉన్నాయని వీటిలో గంజాయి నివారించే దిశగా కృషి చేస్తున్నట్లు వివరించారు. గుడుంబా తయారు చేస్తున్న పలువురిని అదుపులోకి తీసుకోవడంతో పాటు బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు. కావాల్సిన సిబ్బంది లేకపోవడం కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అయినప్పటికీ కల్తీ మద్యం నివారణలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మద్యం విషయంలో ప్రభుత్వ విధానాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని మద్యం దుకాణాలలో కొనుగోళ్లకు సంబంధించి ఎప్పటికప్పుడు రికార్డులు నిర్వహించేలా చూస్తున్నట్లు వివరించారు. గుడుంబా తయారీ ఎక్కడైనా కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో తాను గతంలో కూడా పనిచేశానని సొంత జిల్లా కంటే ఎక్కువగా జిల్లాతో అనుబంధం ఉందన్నారు. సెప్టెంబర్ చివరన పదవీ విరమణ చెందనున్న నేపథ్యంలో తన సొంత జిల్లా కంటే ఎక్కువగా జిల్లాతో ఉన్న అనుబంధం మర్చిపోలేని తెలిపారు. అసిఫాబాద్ డివిజన్ పరిధిలోని ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తో పాటు నవ తెలంగాణ పత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేయాలి

• మండల వ్యవసాయ శాఖ అధికారిణి మధులత

నవతెలంగాణ-సిర్పూర్(టి)



నవతెలంగాణ దినపత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా పత్రిక యజమానికి సిబ్బందికి శుభాకాంక్షలు. పత్రికలు స్వతంత్ర ఉద్యమ కాలం నుండి నేటి వరకు ఒక ఆయుధంగా బాధ్యతను నెరవేరుస్తున్నాయి. ఈ బాధ్యతను ఎంత చెప్పినా తక్కువే. దినపత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేయాలి అప్పుడే పత్రికకు ప్రత్యేకంగా గుర్తింపు వస్తుంది. నవతెలంగాణ దినపత్రిక నిరంతరం ప్రజలకు సంబంధించిన సమస్యలను గుర్తించి వాటిని క్రోడీకరించి వ్యాసాలు రాయడం, అవి ప్రజల్లో చర్చకు వచ్చే విధంగా ఉంటాయి. అలాగే ఈ పత్రికలో ప్రతి శీర్షిక ఇంపుగా ఉంటాయి. ఇలాగే భవిష్యత్తులో పత్రిక మంచి గుర్తుపెట్టుకోవాలని ఆశిస్తున్నాం.

ప్రజల సమస్యలను వెలికితీస్తుంది

• ఎస్ఐ దీకొండ రమేష్

నవతెలంగాణ-సిర్పూర్ (టి)



నవతెలంగాణ దినపత్రిక నిరంతరం కార్మిక, కర్షక పక్షాన నిలబడి ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తోంది. అలాగే సాదారణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి, అధికారులకు వాస్తవాన్ని వార్త రూపంలో తీసుకెళ్లడంలో కీలక భూమిక పోషిస్తుంది. భవిష్యత్తులో ప్రజల సమస్యలపై పోరాడే విధంగా యాజమాన్యం, సిబ్బంది కృషి చేస్తూ పత్రికను ఉన్నతస్థాయికి రావాలని ఆకాంక్షిస్తున్నాం. నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా సిబ్బంది, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

78 ఏండ్లు గడిచినా అభివృద్ధి శూన్యం

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కూశన రాజన్న

నవతెలంగాణ-కాగజ్‌నగర్



దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 78 ఏండ్లు కావచ్చినా ఇప్పటి వరకు కుంరంభీం ఆసిఫాబాద్ జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి కూశన రాజన్న అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నీతి అయోగ్ నివేదికలో దేశంలోనే అత్యంత వెనుకబడ్డ జిల్లా కుంరంభీం ఆసిఫాబాద్ జిల్లా అని పేర్కొన్నారని, దీనిని బట్టి చూస్తే ఈ 78 ఏండ్లలో పాలకులు చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే పారిశ్రామికరంగం, వ్యవసాయరంగం ముఖ్యమని, ఈ జిల్లాలో అవి రెండు కూడా ఈ జిల్లాలో శూన్యమని అన్నారు. జిల్లాలో సర్‌సిల్క్ మిల్లు మూతపడ్డా అది తెరుచుకోలేదని, సిర్పూరు పేపర్ మిల్లు తెరుచుకున్నా అది స్థానికులకు ఉపయోగపడడం లేదన్నారు. మిల్లు మూతపడకముందు పర్మినెంట్ కార్మికులు 1140 మంది ఉండగా, ఇపుడు కేవలం 443 మంది ఉన్నారన్నారు. మిల్లు ఆధునీకరణ పేరుతో బయటి వారికే అవకాశాలు కల్పిస్తున్నారని, వ్యవసాయపరంగా చూస్తే జిల్లాలో గడిచిన పదేండ్ల కాలంలో ఒక్క ఎకరానికి కూడా సాగునీరందంచిన దాఖలాలు లేవన్నారు. అడ, జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టులు పేరుకే తప్ప నీరందించడం లేదని, ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగానే ఉన్నాయన్నారు. అడ ప్రాజెక్టు డ్యాం పగుళ్లు తేలితే మరమ్మత్తు చేయాల్సింది పోయి కవర్లు కట్టి నీటిని ఆపే ప్రయత్నం చేస్తున్నారంటే పాలన ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కనీసం ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం చేపడితే జిల్లా సస్యశ్యామలమవుతుందనుకుంటే దానిని కూడా గత ప్రభుత్వం తరలించి ఈ ప్రాంతానికి అన్యాయం చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత ప్రాజెక్టును ఇక్కడే కట్టి తీరుతామని చెపుతున్నా, దీనికి సంబంధించి కార్యాచరణ లేదన్నారు. బడ్జెట్‌లో రూ. 228 కోట్లు కేటాయించినా క్షేత్రస్థాయిలో ఎలాంటి పురోగతి లేదన్నారు. ఇక వైద్యపరంగా చూస్తే జిల్లాకు మెడికల్ కళాశాల వచ్చినా అది ఆలంకారప్రాయంగానే ఉందన్నారు. ఆ కళాశాలలో గోడలు తప్ప అధ్యాపకులు లేరన్నారు. జిల్లాలో చదువుకున్న యువత అధికంగా ఉన్నందున వారికి సాంకేతిక విద్య అందించేందుకు ఐఐటీ, పాలిటెక్నిక్ లాంటి కళాశాలల అవసరముందన్నారు.

ప్రజల పక్షాన ఉంటూ వారికోసం పనిచేస్తా

• జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరరావు

నవతెలంగాణ ఆసిఫాబాద్



నాయకునిగా ఎదగాలంటే ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రత్యక్ష రాజకీయాల్లో ఐదు సంవత్సరాలు పని చేసిన తర్వాత మళ్లీ గెలవడం కత్తి మీద సాము లాంటిది అటువంటి లక్ష్యాన్ని సులభంగా చేరుకోవడంతో పాటు 40 సంవత్సరాల నుండి ప్రజా జీవితంలో కొనసాగుతూ ప్రజల పక్షాన ఉంటూ వారి కోసం పనిచేస్తానని చెబుతున్న స్థానిక జడ్పిటిసి అరిగెల నాగేశ్వరరావు నవతెలంగాణ వార్షికోత్సవ దినోత్సవ సందర్భంగా నవ తెలంగాణతో మాట్లాడారు. గతంలో తాను పనిచేసిన ప్రతి పార్టీలో కూడా ఆదరణ దొరికిందన్నారు. ఏ పార్టీలో పనిచేసిన దాని అభివద్ధి కోసం నిరంతరం కషి చేస్తానని, ప్రజా సమస్యలే తన ప్రధాన ఎజెండా అని తెలిపారు. జిల్లాలో ప్రజలపై పోడు భూములకు సంబంధించి అటవీ అధికారుల దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ అధికారులు తమ తీరు మార్చుకోకుంటే సాగుదారులతో కలిసి పోరాటం చేయాల్సి ఉంటుందన్నారు. బిజెపి అభివద్ధి కోసం కషి చేస్తానని, దీనికోసం గతంలో పనిచేసిన నాయకులను కూడా కలుపుకొని పోతానని తెలిపారు. నియోజకవర్గంలో స్థానిక సంస్థల్లో గెలుపు కోసం కొట్నాక విజయ్ తో కలిసి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వివరించారు. ఎంపీ ఫలితాల్లో నియోజకవర్గంలో మెజారిటీ సాదించడం సంతోషంగా వుందన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులు నియోజకవర్గంలో సరైన విధంగా ఖర్చు చేసేలా చూస్తానని వాటితో పెండింగ్ ప్రాజెక్టు పూర్తి చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులతో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఆ పార్టీలో కూడా వారు గౌరవించారన్నారు. అయితే తాను ఎమ్మెల్సీ కాకుండా ఉండడానికి కొంతమంది ప్రయత్నం చేశారని అది కూడా తన మంచికే జరిగిందన్నారు. నిరంతరం ప్రజల పక్షాన ఉండే తనకు పదవులు ముఖ్యం కాదని తెలిపారు. పదవులకు సంబంధించి బిజెపి నాయకత్వం నుండి తనకు ఎలాంటి హామీ రాలేదని అయితే ఏ పదవి లేకుండా పనిచేయడమే తన నైజం అన్నారు. స్థానిక సంస్థల్లో ప్రజలతో కలిసి పనిచేసే బిజెపికి అధిక మెజారిటీ వచ్చేలా చూడడమే తమ ముందున్న లక్ష్యమని తెలిపారు. జిల్లాలోని ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో పాటు నవతెలంగాణలకు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

చారిత్రక ప్రదేశం మంచిర్యాల


మంచిర్యాల

నవతెలంగాణ-మంచిర్యాల

జిల్లాలో అనేక పర్యాటక స్థలాలతో పాటు చారిత్రక ప్రదేశాలు ఉన్నాయి. మంచిర్యాల అనేసరికి ముఖ్యంగా జన్నారం మండంలోని కవ్వాల్ అటవీ ప్రాంతం గుర్తు కస్తుంది. సఫారీ, గాంధరి ఖిలా, రెండవ అన్నవరంగ పేరు గాంచిన గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం, సింగరేణి బొగ్గు ఘనులు, జైపూర్‌లోని థర్మల్ పవర్ ప్లాంట్‌లతో పాటు అక్కడే ఉన్న మొసళ్ల మడుగు జిల్లాకు ముఖ్య టూరిస్ట్ ప్రాంతాలుగా పేరుగాంచిన చారిత్రక ప్రదేశాలు మంచిర్యాల జిల్లాలో ఉన్నాయి. పర్యాటకులకు కేంద్రంగా మంచిర్యాల జిల్లాకు పేరు వస్తోంది.

కవ్వాల్ వైల్డ్ లైఫ్ శాంక్చురి


కవ్వాల్ టైగర్ ఫారెస్ట్ అంటే ప్రకృతికి అందాలకు నెలవు. దట్టమైన అడవులు, ఎతైన గుట్టలు, కను చూపు మేరలో ఎటు చుసిన పచ్చదనం పరుచుకొని కనువిందు చేసే అటవీ ప్రాంతం మంచిర్లాయ జిల్లా సొంతం. జన్నారం మండల కేంద్రంగా ఉన్న కవ్వాల్ టైగర్ ఫారెస్ట్ ఎకో టూరిస్టులను ఆకట్టుకుంటుంది. హైద్రాబాద్ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రల నుంచి కూడా టూరిస్టులు పెద్ద సంఖ్యలో ఇక్కడికి వస్తుంటారు. అటవీ అందాలు, రక రకాల వన్య ప్రాణులు, జింకలు, వివిధ జాతుల పక్షులను చూసి ఫిదా అవుతుంటారు. ఫారెస్ట్,

గాంధారి ఖిలా వద్ద ట్రెక్కింగ్ చేస్తున్న యువకులు


టూరిస్ట్ డిపార్ట్మెంట్ కలిసి ఏర్పాటు చేసిన జంగల్ సఫారీని ఎక్కువ మంది ఇష్ట పడుతున్నారు. ఫ్యామిలీలతో కలిసి వచ్చి సరదాగా గడుపుతున్నారు. సుమారు 300 రకాల పక్షులను కవ్వాల్ అటవీ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. ఏటా నిర్వహించే 'బర్డ్ వాక్' ఫెస్టివల్‌కు రాష్ట్ర నలు మూలల నుంచి పక్షి ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు.

గోండు రాజుల కోట

దీనినే ఘూందారి కిల్లా అంటారు. వెయ్యేండ్ల చరిత్ర ఉన్న ఈ కోట మందమర్రి మండలం లోని బొక్కల గుట్ట గ్రామం నుంచి మూడు కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. అప్పటి గోండు రాజులూ దీన్ని నిర్మించారని అక్కడి ప్రజలు చెప్తారు. కోట లోపల గోడలపై చెక్కిన కాల భైరవుడు, శివుడు, గణపతి, ఆంజనేయుడు విగ్రహాలు కనిపిస్తాయి. ఇక్కడ మూడు బావులు ఉంటాయి. వాటిలో ఒక్కటైనా ఏనుగుల బావిలో నీళ్ల


గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం

తాగేందుకు ఒకప్పుడు ఏనుగులు, గుర్రాలు ఇక్కడికి వచ్చేవని చెప్తారు. అక్కడి వాళ్ళు రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘ మాసంలో ఈ కోటలోని మైసమ్మ గుడిలో పెద్ద జాతర నిర్వహిస్తారు. అమ్మ వారికి మొక్కులు చెల్లించేందుకు మంచిర్యాల జిల్లా తో పాటు, ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తుంటారు. ప్రతి ఏడాది ఇక్కడ మహంకాళి జాతర నిర్వహిస్తారు.

శివ్వారం శాంక్చురి

గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్న ఈ శాంక్చురిలో మార్ష్ జాతి మొసళ్ళు ఎక్కువగా ఉంటాయి. మంచి నీళ్లలో ఉండే వీటిని 'మగ్గర్ మొసళ్ళు' అని కూడా పిలుస్తుంటారు. ఇందులో ఉన్న మొసళ్లను కాపాడాలనే ఉదేశ్యంతో దీన్ని శాంక్చురిగా ఏర్పాటు చేశారు. ఇది 32 చదరపు కిలోమీటర్ల దూరం విస్తరించి ఉంటుంది. తెల్లమద్ది, నల్ల మద్ది, నల్ల కొడితే వంటి ఔషధ మొక్కలు ఇక్కడ ఎక్కువగా ఉంటాయి. ఎలుగుబంటి, చిరుత


కవ్వాల్‌లో బర్డ్ వాక్

పులి, వివిధ రకాల కోతులు, ఇక్కడ ఎక్కువగా కనిపిస్తాయి. ఇక్కడ పోటింగ్ కూడా చేసేందుకు వీలు కల్పించారు.

తెలంగాణ అన్నవరం

జిల్లాలోని దండేపెల్లి మండలంలోగల గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం ఇక్కడ ప్రసిద్ధి గాంచిన ఆలయం ఉంటుంది. దీన్ని తెలంగాణ అన్నవరంగా పిలుస్తారు. ఇది గోదావరి నది తీరాన వెలిసి ప్రసిద్ధిగాంచిన ఆలయంలో సత్యనారాయణ స్వామి కొలువై ఉన్నారు. కార్తీక మాసంలో భక్తులు ఎక్కువగా ఇక్కడికి వస్తుంటారు.

సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్

జైపూర్ మండలంలోని పెద్దపల్లి గ్రామంలో ఉంది. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ 1200 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఉంది. ఇక్కడ 600 మెగావాట్ల రెండు యూనిట్లు ఉంటాయి. దీన్ని సింగరేణి కాలరీస్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ నడుపుతుంది. మంచిర్యాలకు దగ్గర్లోనే రవీంద్రఖనితో పాటు జిల్లాలో ఐదు బొగ్గు ఘనులు ఉన్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన ఉద్యోగులు ఎంతో మంది సింగరేణిలో పని చేస్తూ ఉంటారు. అధికారుల అనుమతితోబొగ్గు ఘనులను సందర్శించేందుకు అనేక మంది పర్యాటకులు వస్తుంటారు.


సింగరేణిని సందర్శించిన పర్యాటకులు

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి

- జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్

నవతెలంగాణ-మంచిర్యాల

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నుంచి జిల్లా ప్రజల కాపాడేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి హరీష్ రాజ్ అన్నారు. 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నవ తెలంగాణతో మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, వైద్య శాఖ అధికారులకు శు భాకాంక్షలు తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపధ్యంలో జిల్లా వైద్య శాఖ అధ్వర్యం లో తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంటూ వ్యాధులు, డెంగ్యూ పై అప్రమత్తంగా ఉన్నామన్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలలో వ్యాధుల స్థాయి పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఆహారం విషయంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం తరపున ఇంటి ఇంటికి ఫీవర్ సర్వే చేపడుతున్నామని, ప్రతి ఇంటికి మందులు సరఫరా చేస్తున్నామన్నారు. డెంగ్యూ వ్యాధులు ఎక్కువా ఏ ప్రాంతంలో ప్రబలే అవకాశాలు ఉన్నాయి అనే



ముందస్తు సర్వేలు చేపడుతున్నామన్నారు. గ్రామాల్లో పట్టణాల్లో దోమల మందు నివారణకు, దుర్వాసనలకు బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్, ఇండ్లలో స్ప్రే చేయడం లాంటివి చేస్తున్నామని అన్నారు. వ్యాధుల నియంత్రణకు జిల్లా లోని పీహెచ్‌సీలు, బస్తి దవాఖాన, ప్రయివేట్ హాస్పిటల్‌ల నుండి వివరాలు సేకరిస్తున్నామన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాలో డెంగ్యూ, ఫీవర్ కేసులు తగ్గుముఖం పట్టినట్లు తెలిపారు. మాత శిశు ఆరోగ్య కేంద్రంతో గర్భిణులు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, జిల్లాలోని ప్రయివేట్ హాస్పిటల్స్‌లో జరిగే సర్జరీలపై ప్రత్యేక దృష్టి సారిస్తమన్నారు. కడుపు కోతలు లేకుండా సాధారణ ప్రసవాలు జరిగేలా గైనకాలజిస్టలతో సమావేశం ఏర్పాటు చేసి తగిన సూచనలు అందిస్తామన్నారు. జిల్లాలోని ప్రయివేట్ హాస్పిటల్‌ల నిర్వాహకులు, డాక్టర్‌లు తప్పకుండ అనుమతులు పొంది సర్టిఫైడ్ డాక్టర్‌లతో చికిస్త అందించాలని, జిల్లా లోని స్కానింగ్ సెంటర్‌లు, ల్యాబ్స్, ప్రయివేట్ హాస్పిటల్స్ నిర్వాహకులు క్లినికల్ ఎస్టాబ్లిషమెంట్ ఆక్ట్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు.

ఉత్తమ విద్యను అందిస్తున్నాం

- జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.యాదయ్య

నవతెలంగాణ-మంచిర్యాల



జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించేలా కృషి చేస్తున్నామని జిల్లా విద్య శాఖ అధికారి ఎస్ యాదయ్య తెలిపారు. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు విద్య శాఖ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత మైన విద్యను అందించేలా జిల్లా విద్యాశాఖ పని చేస్తుందన్నారు. పాఠశాలలో మౌలిక వసతులతో పాటు, మంచినీటి, మరుగుదొడ్ల సదుపాయాలు కల్పించామన్నారు. సబ్జెక్టు టీచర్‌లతో బోధనా, సన్న బియ్యంతో మధ్యాహ్న బోజనం కల్పిస్తున్నామన్నారు. ఇప్పటికే ఒక జత యూనిఫామ్, బుక్స్ అందించినట్లు తెలిపారు. ఇనోవెషన్ కార్యక్రమాలతో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీస్తున్నామని ఇప్పటికే మంచిర్యాల జిల్లా నుంచి రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు ప్రతిభ చాటినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు చివరి దశకు చేరుకున్నాయని వాటి ద్వారా విద్యార్థులకు ఉన్నత సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. విద్యార్థులు మెరుగైన విద్య కోసం ప్రభుత్వ పాఠశాలలను ఉపయోగించుకొని శ్రద్ధతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

- గ్రామాల్లో రోజు చెత్త సేకరణ
- డంపింగ్ యార్డులకు తరలింపు

నవతెలంగాణ-హాజీపూర్



వ్యాధుల సీజన్‌లో గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ మధుసూదన్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. రోజు చెత్త సేకరిస్తూ డంపింగ్ యార్డ్‌లకు తరలిస్తున్నామని తెలిపారు. స్వచ్ఛదనం-వచ్ఛదనం కార్యాక్రమంలో భాగంగా 12 వేల మొక్కలు నాటాంమని పేర్కొన్నారు. జిల్లా ప్రత్యేక అధికారి, కలెక్టర్ల పర్యవేక్షణలో ఆ కార్యక్రమాన్ని పూర్తి చేశామని తెలిపారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు పూర్తి చేశామని అన్నారు. దోమల నివారణకు మురికి కాలువల్లో, నీటి కుపాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించామని తెలిపారు. రోజు వారీ పనుల్లో ప్రత్యేకాధికారులు, గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేకాధికా రులను కేటాయించి వారి పర్యవేక్షణలో క్రమం తప్పకుండా రోజువారి పనులు చేయిస్తున్మాన్నారు.

అభివృద్ధి పథంలో జన్నారం మండలం


- మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్

నవతెలంగాణ-జన్నారం



గత ఐదు సంవత్సరాల పదవి కాలంలో జన్నారం మండలాన్ని ఎంతో అభివృద్ధి చేశామని జన్నారం మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ అన్నారు. పేద ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ, ప్రతి సమస్యను తీర్చామన్నారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిలో, రైతు వేదికలు డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, హరితవనాలను ఏర్పాటు చేశామన్నారు. పదవి కాలంలో రూ.50 లక్షల వరకు జడ్పీ నిధులు తీసుకొచ్చి మండలంలో సీసీ రోడ్లు, మురిగి కాలువల నిర్మాణాలు, మరెన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు. రైతు బీమా రైతు బంధు లాంటి పథకాలతో ప్రజలకు దగ్గరయ్యామన్నారు. మండలంలో ఎంతోమంది పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించి వారికి అండగా నిలిచామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు.

నవతెలంగాణ 2015-2024 ANNIVERSARY CELEBRATIONS
15th August INDEPENDENCE DAY



ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో.. ఉషోదయాన్ని నింపుతూ...
అనుదినం జన స్వరంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ...
పరిష్కారం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి....
నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

రాథోడ్ రామారావ్ ఉపాధ్యాయులు
టి.డబ్ల్యు.స్కూల్ - పోలమద్రి
జిపి పిట్టబొంగరం, మం॥ ఇంద్రవెల్లి

శ్రీ వెంకటరమణ వెజిటెబుల్ నర్సరీ
మా వద్ద టమాట, మిరప, వంకాయ, క్యాలిఫ్లవర్, క్యాబేజీ, బంతి నార్లు లభించును
గుడిహత్నూర్ నుంచి ఉట్నూర్ వెళ్ళేదారి, పెట్రోల్ బంక్ ప్రక్కన, గుడిహత్నూర్
సెల్ నెంబర్ : 9573173653, 9281057558


నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
మరియు
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
నవతెలంగాణ 2015-2024 ANNIVERSARY CELEBRATIONS
మీ శ్రేయోభిలాషి - ఇచ్చోడ

నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
రాథోడ్ గణేష్ ఏఓ- ఉట్నూర్
కుడ్మెత జయశ్రీ ఏఈఓ - ఉట్నూర్
ఆత్రం జయశ్రీ ఏఈఓ - నర్సపూర్(బి)
బత్తుర రవిందర్ ఏఈఓ - శ్యాంపూర్
జడ దేవేందర్ ఏఈఓ - పులిమడుగు
సుతారి రంజిత్ ఏఓ- ఉమ్రి
కొట్టె వినయ్‌కుమార్ ఏఓ- హస్నాపూర్
బోడుకే మహేష్ ఏఓ- సాలేవాడ(బి)
మారిశెట్టి సాయికృష్ణ ఏఓ- సాలేవాడ(బి)
వ్యవసాయ శాఖ కార్యాలయం - ఉట్నూర్

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
మరియు
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక కు
9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
జైపాల్ ఏఈ
ఆర్.డబ్ల్యూ.ఎస్- సిరికొండ

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
మరియు
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
9th ANNIVERSARY
నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక
రవీందర్ పి.జి.హెచ్.ఎం
ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల-రిమ్మ
మం॥ సిరికొండ, జి॥ ఆదిలాబాద్

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
మరియు
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
నవతెలంగాణ 2015-2024 ANNIVERSARY CELEBRATIONS
మీ శ్రేయోభిలాషి - ఇంద్రవెల్లి



నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక కు
9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో.. ఉషోదయాన్ని నింపుతూ...
అనుదినం జన స్వరంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ...
పరిష్కారం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి....
సిడాం లాల్‌షావ్ హెచ్.ఎం
టి.డబ్ల్యు ఆశ్రమ పాఠశాల
పిట్టబొంగరం, మం॥ ఇంద్రవెల్లి
నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ 2015-2024 ANNIVERSARY CELEBRATIONS
ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో.. ఉషోదయాన్ని నింపుతూ...
అనుదినం జన స్వరంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ...
పరిష్కారం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి....
నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ఆర్ అండ్ బి కార్యాలయం - జిల్లా నిర్మల్

నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక కు
9వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు



ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో.. ఉషోదయాన్ని నింపుతూ...
అనుదినం జన స్వరంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ...
పరిష్కారం కోసం అలుపెరుగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి....
నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
రాథోడ్ ప్రేమ్‌సింగ్ హెచ్.ఎం
టి.డబ్ల్యు.స్కూల్ - జాలంతాండా
మం॥ ఇంద్రవెల్లి, జి॥ ఆదిలాబాద్

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
మరియు
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక కు
9వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రవీణ్ ఏఈఓ
దీపక్ ఏఈఓ
వ్యవసాయ శాఖ కార్యాలయం - సిరికొండ

9th ANNIVERSARY
అనుదినం జనస్వరం
నవతెలంగాణ సమగ్ర తెలుగు దినపత్రిక
అనుదినం జన స్వరంగా.. ప్రతి అక్షరం ప్రజల చేతిలో ఆయుధంగా...
నిరంతర వార్తా స్రవంతియై ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్న
నవతెలంగాణ దినపత్రిక... పత్రిక యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి ...
నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ పర్యవేక్షక ఇంజనీర్ కార్యాలయం నిర్మల్ జిల్లా

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రో॥ శ్రీనివాస్
శ్రీనివాస్ ట్రేడర్స్, సీడ్స్ అండ్ పెస్టిసైడ్
మజీద్ చౌక్, ముధోల్
15th August INDEPENDENCE DAY
ఎనుపోతుల శంకర్
అక్షర ట్రేడర్స్, సీడ్స్ అండ్ పెస్టిసైడ్
మజీద్ చౌక్, ముధోల్

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ మరియు
ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, అధికారులకు,
శ్రేయోభిలాషులకు, ప్రజలకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
సోయం ఇందురావు
టీఎస్‌యూటీఎఫ్ - జిల్లా ప్రధాన కార్యదర్శి
ఆసిఫాబాద్
శాంతి కుమారి
టీఎస్‌యూటీఎఫ్ - జిల్లా అధ్యక్షురాలు
ఆసిఫాబాద్

సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



నవతెలంగాణ -ముధోల్

రాష్ట్ర పంచాయతీరాజ్, శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్కను హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో బుధవారం తెలంగాణ జన సమితి ముధోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి సర్దార్ వినోద్ కుమార్ కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు బీటీ రోడ్లు, బ్రిడ్జిలు, అంగన్‌వాడీ భవనాలు, పలు పాఠశాలల భవనాలు, ప్రహరీ గోడలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు.

P. RAMU
SE
RATHOD VITTAL
EE - Irrigation
Division No. 2 Adilabad
15th August INDEPENDENCE DAY
ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు, నాయకులకు,
ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, రైతులకు,
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
DYEE - Irrigation Sub Division No. 1 Adilabad
DYEE - Irrigation Sub Division Satnala
DYEE - Irrigation Sub Division Utnoor
DYEE - Irrigation Sub Division Ichoda
Excutive Engineer Irrigation Staff Division No. 2 Adilabad

15th August INDEPENDENCE DAY
ముధోల్ మండల ప్రజలకు, అధికారులకు
కార్యకర్తలకు, నాయకులకు,
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
రావుల గంగారెడ్డి
ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ
గ్రా. ఎడ్‌బిడ్, మం ముధోల్
రావుల శ్రీనివాస్
యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు
గ్రా. ఆష్ట, మం.ముధోల్

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
పెర్క శ్రీకాంత్
పంచాయతీ యూనియన్
ప్రధాన కార్యదర్శి - ఆసిఫాబాద్
ఆసిఫాబాద్ మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు

24గంటలు పిల్లల వైద్య
నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
మాత
పిల్లల హాస్పిటల్
డా॥ శ్రీశైలం
MBBS (KAKATIYA)
Paediatrics, DNB
NALS, PALS (PGIMER)
Children Specialist & Neonatologist
TTD కళ్యాణ మండపం ఎదురుగా, వెంకటేశ్వర టాకీస్ వెనుక, అశోక ఆటోస్టోర్ దగ్గర, N.H.రోడ్, మంచిర్యాల.
Cell: 9490 886 108, 7889 049 835.

ఆసిఫాబాద్ జిల్లా ప్రజలకు, నాయకులకు,
ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, రైతులకు,
నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
15th August INDEPENDENCE DAY
రాణా ప్రతాప్
టాస్క్ ఫోర్స్ సి.ఐ - ఆసిఫాబాద్

నవతెలంగాణ 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రో॥ ఎం. కోటేష్
సెల్: 8501016028
మా వద్ద అన్ని రకముల విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు లభించును.
శివ ట్రేడర్స్
సీడ్స్, ఫెస్టిసైడ్స్ అండ్ ఫర్టిలైజర్
ఎంపిడిఓ ఆఫీస్ ఎదురుగా, బస్టాండ్ దగ్గర,
సిర్పూర్ టౌన్ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా

నవతెలంగాణ
9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో..
ఉషోదయాన్ని నింపుతూ...
అనుదినం జన స్వరంగా
తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ...
పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి....
నవతెలంగాణ 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి - హాజీపూర్

ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో.. ఉషోదయాన్ని నింపుతూ...
అనుదినం జన స్వరంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ...
పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి....
నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి - ఆసిఫాబాద్

నిర్మల్ జిల్లా పోలీస్ ఉన్నత అధికారులకు,
సిబ్బందికి, ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు
నవతెలంగాణ 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
సక్రియా నాయక్
ఎస్సై - లోకేశ్వరం

అలరిస్తున్న జలపాతాలు

- జిల్లాలో మూడు వాటర్ ఫాల్స్
- ప్రకృతి ఒడిలో సేద తీరుతున్న పర్యాటకులు

నవతెలంగాణ-మంచిర్యాల

జిల్లాలో ఉన్న జల పాతాలు పర్యాటకులను అలరిస్తున్నాయి. చిన్నాపెద్ద తేడా లేకుండా జలపాతాల వద్దకు వెళ్లి సరదాగా గడుపుతున్నారు. సాధారణ రోజుల్లో కంటే వర్షాకాలంలో వాటర్ ఫాల్ చూసే అనుభూతే వేరు అంటున్నారు. వర్షాకాలం వచ్చిందంటే వాటర్ ఫాల్స్ వద్ద సందడి మరింత పెరుగుతోంది. పచ్చని ప్రకృతి సోయగాలను ఆస్వాదించేందుకు సుదూర ప్రాంతాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. జిల్లాలో మూడు జలపాతాలు చూపర్లను ఆకట్టుకునే విధంగా ఉంటున్నాయి. ఇక అందులోనూ వర్షాకాలం అయితే చెప్పనవసరం లేదు. సెలవు రోజుల్లో ఈ వాటర్ ఫాల్స్ ప్రకృతి ప్రేమికులను కట్టిపడేస్తున్నాయి. ప్రతి ఏడాది వర్షాకాలం వచ్చిందంటే చాలు అడవి ప్రాంతమంతా పచ్చదనం పర్చుకుంటుంది. ఇలాంటి అడవిలో ఉండే ఎత్తైన కొండలపై నుంచి జాలు వారే తజపాతాలను వీక్షించేందుకు పర్యాటకులు వస్తుంటారు.




గుండాల జలపాతం

గుండాల జలపాతం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలంలో ఉన్నపటికీ మంచిర్యాల జిల్లా వాసులకు దండేపల్లి నుంచి వెళ్లేందుకు రహదారి మార్గం ఉంది. దండేపెల్లి గ్రామం నుంచి దాదాపు 15కిలో మీటర్లు వెళ్తే ఈ గుండాల జలపాతం కనిపించదు. వెళ్లే దారిలో ప్రకృతితో కూడిన ఎన్నో అందాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. వెళ్లే మార్గం కాస్త ఇబ్బందిగా ఉన్నప్పటికీ జలపాతం ప్రాంతానికి వెళ్ళే సరికి ప్రయాణ కష్టాలు అన్ని మర్చిపోతారు. అక్కడికి వెల్లాక గుండాల గ్రామలో నివసించే వారి ఇండ్లు, అక్కడి ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలు చూసి ఆనంతంగా గడుపుతారు. ఇంకా అక్కడి నుండి గుట్టల ప్రాంతం కింద ఉన్న జలపాతానికి వెళ్లి సందడి చేస్తున్నారు. కొండలపై నుండి జాలు వారే నీటి కింద స్నానాలు చేస్తూ కాలక్షేపం చేస్తారు.

సర్వాయి లొద్ది జలపాతం

జిల్లాలోని ఘఢ్పూర్ ప్రాంతంలో ఇటీవల కొత్తగా ఒక జలపాతం జిల్లా ఎ ా స ి ం ల న ం ఆకట్టుకుంటోంది. దాని పేరు సర్వాయి లొద్ది మంచిర్యాల పట్టణం నుంచి 18 కిలోమీటర్లు దూరంలో ఉంటుంది. ఈ వాటర్ ఫాల్ ఎన్నో ఏండ్ల నుంచి ఉన్నప్పటికీ అంతగా ఎవరి ద్రుష్టి పడలేదు. గత రెండు సంవత్సరాలుగా కొందరు యువకులు ఇక్కడికి వెళ్లి ఫోటో లు వీడియోలు సోషల్ మీడియాలో పెట్టె సరికి ఈ జలపాతం వెలుగులోకి వచ్చింది. దీంతో ఈ జలపాతనికి కూడా పెద్ద ఎత్తున పార్యాటకుల సందడి మొదలైంది. జలపాతం దగ్గరి వరకు వాహనాలు వెళ్తుండడంతో వీకెండ్‌లో పెద్ద ఎత్తునా పర్యాటకులు వస్తున్నారు.



క్షిర వాటర్ ఫాల్

వ ం ం ద ి వ ం (రి మండలం మేడారం గ్రామంలో క్షీర(బోధర జ ల పా త ి ం) అ ని పిలుస్తారు. పేరుకు తగ్గట్టే ఈ జలపాతం 100 అడుగుల ఎత్తు నుంచి కిందకు జాలువారుతున్న నీరు తెల్లని పాలవలే చూపరులను ఆకట్టుకుంటుంది. మేడారం గ్రామం నుంచి 3 కిలో మీటర్లు దూరంలో ఈ జలపాతం కనువిందు చేస్తోంది. ఇక్కడికి వెళ్ళాలంటే పెద్ద సాహసమే చేయాల్సి ఉంటుంది. గుట్టలు, బండలతో పరుచుకొని ఉన్న ఈ రహదారి గుండా వెళుంటే ట్రెక్కింగ్ చేసిన అనుభూతి కలుగుతుంది. ప్రకృతి ప్రేమికులు జలపాతానికి వెళ్లే దారి అంత చెట్లు, కొండలతో పక్షుల కికిరావాలతో పలురకాల వింత పక్షులను చూపరులను కనువిందు చేస్తుంది.



సత్వర న్యాయమే లక్ష్యం

- మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్

నవతెలంగాణ-మంచిర్యాల

బాధితులకు సత్వర న్యాయం చేకూర్చడంతోపాటు, నేరాలను తగ్గించడమే లక్ష్యంగా జిల్లా పోలీసు యంత్రంగం పని చేస్తుందని మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నవ తెలంగాణతో మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు ఆదేశాల మేరకు కొత్తగా ఏర్పడిన నేర, న్యాయ చట్టాల ద్వారా బాధితులకు సత్వర న్యాయం చేకూరుతుందని అన్నారు. నేరాలను తగ్గించడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పని చేస్తోందని తెలిపారు. చట్టలపై కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు అవగాహన కల్పించామన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లు, పోలీస్ కార్యాలయాల్లో నేరాల నమోదు నిమిత్తం వినియోగించే సాఫ్ట్ వెర్ అప్‌గ్రెడేషన్ ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలిపారు. కొత్త చట్టాల అములుకు పోలీసు యంత్రంగం సమిష్టిగా కృషి చేస్తోందన్నారు. ఠాణల పరిధితో నిమిత్తం లేకుండా జీరో ఎఫ్ఐఆర్ కు చట్టంలో ప్రత్యేక మార్గ దర్శకాలు రూపొందించారు. ఏ రాష్ట్రంలో ఫిర్యాధు చేసిన సంబంధిత ఠాణకు పంపేలా మార్పులు జరిగాయని తెలిపారు. ఇప్పటికే జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదు అయినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదుల మేరకు సమగ్ర విచారణ చేపట్టి పూర్తి స్థాయి విచారణ చేసి నిందితులకు శిక్ష పడేలా పోలీస్ యంత్రంగం పని చేస్తుందన్నారు.



డ్రగ్స్ నియంత్రణే లక్ష్యం

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడమే ముఖ్య ఉదేశ్యమన్నారు. ఇప్పటికే జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గంజాయి నిర్మూలనకు జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌కు ప్రత్యేక కిట్లు వచ్చినట్లు, అందులో గంజాయి సేవించినట్లు రుజువైతే వారిని జిల్లా హాస్పటల్‌లో ఉన్న డ్రగ్ అడిక్షన్ సెంటర్‌కు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా సూచనలు అందిస్తున్నామన్నారు. యువత, విద్యార్థులకు, మత్తు పదార్థాలు వినియోగించడం ద్వారా జరిగే అనర్థాలపై ఇటీవల చిత్రీకరించిన ఒక వీడియో చూపిస్తూ మత్తు పదార్థాలపై అవగాహనా కల్పిస్తున్నామన్నారు. జిల్లాకు ముఖ్యంగా మహారాష్ట్ర, చత్తీస్ఘడ్ రాష్ట్రాల నుంచి గంజాయి సరఫరా అవుతున్న నేపథ్యంలో అట్టి ప్రాంతాలపై ప్రత్యేక ద్రుష్టి సారించి అక్కడి వారిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇటీవల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గంజాయి విక్రయిస్తున్న వారిని అదుపులోకి తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులను, యువకులను లక్ష్యంగా చేసుకుని కొందరు అక్రమార్కులు గంజాయి, డ్రగ్స్ దందాను జిల్లాలో కొనసాగిస్తున్నారని గుర్తించామన్నారు. వారిని త్వరలోనే అధుపులోకి తీసుకుని గంజాయి రహిత జిల్లాగా మారుస్తామన్నారు.

రైతు వేదిక ద్వారా అవగాహన కల్పిస్తునాం

- మండల వ్యవసాయ అధికారి చెల్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-లక్షెట్టిపేట



మండలంలోని రైతు వాదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సేంద్రియ వ్యవసాయంపై, విస్తృత వ్యవసాయ సాగు పంటలపై వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి నిర్వహించి రైతులకు అవగాహన కార్యక్రమాలు చెపడుతున్నామని మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ మండల రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని రైతులకు విత్తనాల ఎంపిక, అధిక సాంద్రత పత్తి పంట సాగు విధానం, సేంద్రియ వ్యవసాయం లవగాహన కల్పించామని తెలిపారు. ప్రతిరోజు పర్యటనలో భాగంగా రైతులకు ఎప్పటికప్పుడు సలహేలు ఇస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని, మండలంలోని అధికారులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.

అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందిస్తాం

- ఎంపీడీఓ శశికళ

నవతెలంగాణ-జన్నారం



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీఓ శశికళ అన్నారు. నవతెలంగాణతో ఆమె మాట్లాడుతూ మండల అభివద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. మండలంలో 29 గ్రామపంచాయతీలో పాలన సక్రమంగా సాగుతుందన్నారు. ప్రత్యేక అధికారులతో, ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తున్నామన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందే విధంగా కృషి చేస్తున్నామన్నారు. గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో వేల మొక్కలు నాటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం వారం రోజులు ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు గ్రామాల్లో ఆయా కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించామన్నారు.

ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు

- తహసీల్దార్ శ్రీనివాస్

నవతెలంగాణ-నస్పూర్



ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మిస్తే తొలగించడం జరుగుతుందని తెలిపారు. ధరణి ఫోర్టల్‌లోని సవరణలకు ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాల మేరకు సవరణలు చేస్తామని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులకు ప్రభుత్వం నుండి ఆదేశాలు జారీ కాలేదని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులపై ప్రభుత్వం ఆదేశించిన తర్వాత అర్హులైన వారికి అందజేస్తామన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల ప్రజలకు, అధికారులకు, అనధికారులకు, ప్రజా ప్రతినిధులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

సురక్షితమైన వైద్య సేవలు అందిస్తున్నాం

• డీఎంహెచ్ఓ డా.రాజేందర్



నవతెలంగాణ-నిర్మల్

జిల్లా ప్రజలకు సురక్షితమైన నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవంతో పాటు నవతెలంగాణ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 16 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 03 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 01 జనరల్ ఆస్పత్రి, 01 ప్రాంతీయ ఆస్పత్రి, 01 పట్టణ ఆరోగ్య కేంద్రం, 03 బస్తీ దవాఖానాలు, 106 ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. వాటి పరిధిలో జిల్లా వ్యాప్తంగా వైద్య అధికారులు, సామాజిక ఆరోగ్య అధికారులు, పబ్లిక్ హెల్త్ నర్స్, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, ఇలా ఆరోగ్య అధికార సిబ్బంది 559 మంది ఉన్నారు. ఇంకా 32 పోస్టులు ఖాళీ ఉన్నాయని తెలిపారు. వాటిని త్వరలోనే భర్తీ చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతమున్న ఆస్పత్రులు కొన్ని సొంత భవనాల్లో ఉండగా, మరికొన్ని ప్రయివేటు అద్దె భవనాల్లో ఉన్నాయని, సొంతభవనాలకై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని వెల్లడించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద జిల్లాలో 08 ప్రయివేట్ ఆస్పత్రుల్లో, 06 ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలు అందిస్తున్నామని తెలిపారు. బాలింతలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించడానికి 'అమ్మ కోసం' అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రక్తహీనత కారణంగా సంభవించే మాతృత్వ మరణాలను అరికట్టేందుకు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు, జిల్లాలో 'అనీమియా సే నిర్మల్ ముక్త్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. గర్భిణిల్లో రక్తహీనతను నివారించడానికి పోషకాహార కిట్లను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. జిల్లాలో గ్రామ గ్రామాన అంటువ్యాధి ప్రభావం తగిన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతివారం ఫ్రైడే డ్రైడేగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇందులో ప్రభుత్వ శాఖలు ప్రజలను భాగస్వాములుగా చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం దృష్ట్యా అదనంగా మంగళవారం సైతం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజు శాఖపరమైన బృందాల వారీగా జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఫీవర్ సర్వేలను చేస్తున్నామని తెలిపారు. దోమల నివారణకు డెంగ్యూ, మలేరియా ఇతర వ్యాధుల నిర్మూలనకు జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో ఫాగింగ్, చేస్తున్నామని, నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుందని తెలిపారు. దోమతెరలు సైతం పంపిణీ చేస్తున్నామన్నారు. దోమల లార్వా నివారణ కోసం స్ప్రే చేయడం జరుగుతుందన్నారు. ప్రతినిత్యం మెడికల్ క్యాంపులను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. జిల్లాలోని ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు.

ఆకలి సూచీలో 102 దేశాల తర్వాతనే భారత్

• సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న



నవతెలంగాణ-నిర్మల్

భారతదేశం వెలిగిపోతుందని, దూసుకుపోతుందని గొప్పలు చెప్పుకుంటున్న మనం ప్రపంచ ఆకలి సూచీలో ఇండెక్స్‌లో 102 దేశాల తర్వాతనే మన భారతదేశం ఉందని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కె.రాజన్న అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ, నవతెలంగాణ తొమ్మిదవ వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దేశంలో మూడోసారి బీజేపీ ప్రభుత్వం, మోడీ సర్కార్ అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు అంబానీ, అదానీలకు భారత దేశ సంపద దోచి పెడుతున్నారే తప్ప, ప్రజలకు మాత్రం ఒరిగిందేమీ లేదని అన్నారు. దేశ రాజధానిలో రైతుల సమస్యల పరిష్కారానికి 14 నెలలు ఆందోళన చేసి, 700 మంది రైతులు చనిపోతే, రైతులకు దేశ ప్రధాని క్షమాపణ చెప్పి కాళ్లు మొక్కిన నేటికీ రైతుల సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎస్‌పీ కనీస పంటల మద్దతు ధర నేటికీ లభించలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రయివేటు వ్యక్తులకు అప్పగిస్తూ ఎల్ఐసీ, బీఎస్ఎన్ఎల్ రైల్వే విమానయానం, ఓడరేవులు, సింగరేణి భాకులు, అనేక రంగాలను కార్పొరేట్ చేతుల్లో పెట్టిన ఘనత దేశ ప్రధానికే దక్కుతుందని మండిపడ్డారు. దేశంలో నిరుద్యోగ సంఖ్యను పెంచే విధంగా దేశ పరిస్థితి ఉందని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి, మోడీ మాట తప్పడం జరిగిందని అన్నారు. విదేశీ పర్యటనలో కోట్లు ఖర్చు పెడుతూ విదేశీ పర్యటనలకు పరిమితమయ్యారని అన్నారు. ప్రజల ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం, తీర్చడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. 2014లో ఉన్నటు వంటి ధరలు నేటితో పోలిస్తే విపరీతంగా పెరిగిపోయాయని, సామాన్య ప్రజల జనజీవనం చిన్నాభిన్నం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పరిశ్రమలను, బీఎస్ఎన్ఎల్ నిర్వీర్యం చేసి జియో రియలన్స్ అంబానీ చేతిలో పెట్టిన ఘనత దేశ ప్రధానికి దక్కుతుందని అన్నారు. మతాల పేరుతో చిచ్చు పెడుతూ ఎక్కువ కాలం ప్రజలను మభ్య పెట్టలేరని, ప్రజలందరూ గుర్తిస్తున్నారని, ఎక్కువ కాలం కొనసాగాయని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గుర్తిస్తున్నారని అన్నారు. ఇటువంటి అసమర్థ ప్రజాస్వామ్య వ్యతిరేక మతోన్మాద పాలనను బట్ట బయలు చేసేది నవతెలంగాణ దినపత్రిక అని కొనియాడారు.

త్యాగధనుల పుణ్యఫలాలను నేడు అనుభవిస్తున్నాం

• కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి కంది శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెల్ల దొరల బానిస సంకెళ్ల నుంచి ఎందరో మహనీయులు, సమర యోధులు, త్యాగధనుల పుణ్యఫలంగా వచ్చిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని మనం నేడు అనుభవిస్తున్నామని, నాటికి నేటికి ఎంతో తేడా ఉందని కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అనంతరం తొలి ప్రధాని నెహ్రూ అవలంభించిన దార్శనికతను, ఇందిరా, రాజీవ్ గాంధీల పాలనలో పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని చేసిన పథకాలను గుర్తుకు తెచ్చేలా వారి అభివృద్ధి కోసం ఇవాళ మన తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా పాలన కొనసాగుతోందని అన్నారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో పంచవర్ష ప్రణాళికలు రూపొందించి, దేశాన్ని సరైన మార్గంలో నడిపించారని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వాలు కూడా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జన రంజకమైన పరిపాలన చేస్తూ దేశాభివృద్ధికి తగిన తోడ్పాటును అందించాయని అన్నారు. కాని ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆ స్ఫూర్తికి పూర్తిగా తూట్లు పొడుస్తూ అధికారమే లక్ష్యంగా ముందుకు పోతోందన్నారు. ప్రస్తుత మోడీ ప్రభుత్వం దేశాన్ని సమూలంగా పతనావస్థకు చేర్చిందని తెలిపారు. అలనాడు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ప్రభుత్వరంగ సంస్థలను నెలకొల్పి ఆర్థికాభివృద్ధి అందిస్తే బీజేపీ ప్రభుత్వం ఆ సంస్థలను అదానీ అంబానీలకు అప్పనంగా కట్టబెడుతోందని అన్నారు. నాడు భిన్నత్వంలో ఏకత్వంలా భారతీయతను ప్రతిబింబించే విధంగా పాలన సాగితే నేడు మత కల్లోలాలను రెచ్చగొట్టేలా బీజేపీ ప్రభుత్వం దుందుడుకుగా వ్యవహరిస్తోందని తెలిపారు. తెలంగాణాలో స్వరాష్ట్రం సిద్ధించాక పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు పేదరికంతో, నిరుద్యోగంతో అనేక కష్టాలు అనుభవించారని అన్నారు. అందుకే ఆపార్టీకి ఎన్నికల్లో బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకున్నారు. కాంగ్రెస్ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పరిపాలన చేసే పార్టీ పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సరైన ప్రజా పాలన సాగిస్తున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలు నెరవేరుస్తూ మా ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని పొందిందన్నారు. గత ప్రభుత్వాల తప్పిదాల కారణంగా అప్పుల్లో కూరుకు పోయిన రాష్ట్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గాడిలో పెడుతున్నారని తెలిపారు. కేంద్రంలో పీఠానికి బీటలు పడకుండా మద్దతిచ్చిన పార్టీలకు భారీ మొత్తంలో నిధులు కేటాయించిన బీజేపీ సర్కార్ తెలంగాణకు మొండి చేయి చూపిందని, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు తాజాగా విదేశీ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి రూ.73వేల కోట్ల పెట్టు బడులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. సీఎం నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెళ్తుందన్నారు. ప్రజల అభీష్టం మేరకు నడుచుకొని మంచి జన రంజకమైన ప్రజా పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తోందని అన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

• తాంసి ఎస్సై శివరాం




నవతెలంగాణ-తాంసి

మండలంలో 12 గ్రామపంచాయతీల్లో అన్ని గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ సిబ్బంది ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలకు యువకులకు నేరాలకు పాల్పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. 78వ స్వాతంత్ర్య దినోత్సవం, నవతెలంగాణ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో గంజాయి సాగు నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కేసుల్లో ఇరికి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని, ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నాం. పోలీస్ స్టేషన్ మీకోసమే ఉందని, సమస్యలు తలెత్తితే నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు.

సమన్వయనంతోనే అభివృద్ధి పనులు చేపడుతున్నాం

• పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య



నవతెలంగాణ-నిర్మల్

అందరి సమన్వయం, సహకారాలతో శాఖపరమైన అభివృద్ధి పనులను చేపడుతున్నామని పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం, నవతెలంగాణ 9 వార్షికోత్సవ సందర్భంగా శాఖపరమైన అభివృద్ధి పనులపై ఈఈ మాట్లాడారు. జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ కింద జిల్లాలోని 150 గ్రామపంచాయతీల్లో పనులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఒక్కొక్క గ్రామానికి రూ.20లక్షలు చొప్పున, రూ. 30కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. జిల్లాలో 357 అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి కావస్తున్నాయని, అందులో ముఖ్యంగా విద్యుత్తు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. పెంబి మండలంలోని పబ్లిక్ హెల్త్ సెంటర్ కు రూ.కోటి 57లక్షలు మంజూరయ్యాయని, పనులు చివరి దశలో ఉన్నాయని తెలిపారు. వచ్చే నెలలో ప్రారంభిస్తామని వెల్లడించారు. గ్రామస్థాయిలో మరమ్మత్తుల కోసం 68 పనుల కోసం ఎంఆర్ఆర్ కింద రూ.55కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అలాగే ఫ్లడ్ డ్యామేజ్ కింద 37 ప్రాంతాల్లో రూ.31. 44 కోట్లు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా శాఖ పరమైన పనులు అందరి సహకారాలతో చేయడం జరుగుతుందని వెల్లడించారు.

దేశం కోసం ప్రాణాలిచ్చేవారే జవాన్లు

• రిటైర్డ్ ఆర్మీ అసోషియేషన్ అధ్యక్షులు శివ



నవతెలంగాణ-కాగజ్‌నగర్

దేశం కోసం ప్రాణాలిచ్చేవారే జవాన్లని రిటైర్డ్ ఆర్మీ అసోషియేషన్ అధ్యక్షులు శివ అన్నారు. దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ఎండనక, వాననకా, పగలు, రాత్రి తేడా లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తేనే దేశంలో ప్రజలు సురక్షితంగా ఉండగలుగుతున్నారని అన్నారు. మా కుటుంబంలో నాన్న, అన్న కూడా దేశ రక్షణ కోసం జవాన్లుగా పని చేశారని, నేను కూడా జవానుగా పని చేసి రిటైరయినట్లు తెలిపారు. దేశమంటే ప్రాణిలిచ్చే కుటుంబం మాదని, ఇపుడు కూడా దేశ రక్షణ కోసం రిటైర్డ్ అసోషియేషన్ సభ్యులందరం మాకు తోచిన విధంగా ఆర్మీకి తగిన సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా కూడా మా అసోషియేషన్ ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రధాని మోదీ హయాంలో జవాన్లకు స్వేచ్ఛ కలిగిందని, జవాబ్‌కు జవాబ్ అనే నినాదంతోనే ఆర్మీ ముందుకు పోవడం మంచి పరిణామమని అన్నారు.



మత్తు నివారణపై ప్రత్యేక దృష్టి

- గంజాయి సాగు చేస్తే కఠిన చర్యలు
- యువత భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు
- రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టిసారిస్తున్నాం
- నవతెలంగాణతో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో మత్తు పదార్థాల సరఫరా, వినియోగాన్ని పూర్తిగా నివారించడంపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నామని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. రైతులు ఎవరైనా గంజాయి సాగు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ పరంగా రావాల్సిన ప్రయోజనాలన్ని దూరమవుతాయని స్పష్టం చేశారు. ముఖ్యంగా జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటుచేశామని చెప్పారు. మత్తుకు బానిసైన వారికి చికిత్సలు అందించేందుకు డీఅడిక్షన్ సెంటర్‌కు సిఫార్సు చేస్తున్నాం. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో పోలీసుశాఖ చేపడుతున్న చర్యలపై ఆయన నవతెలంగాణతో వివరించారు.

డ్రగ్స్ నివారణపై ఎక్కువ ఫోకస్

జిల్లాలో డ్రగ్స్‌ను పూర్తిగా నివారించడంపై ఎక్కువ ఫోకస్ పెట్టామని ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఇది వరకు గంజాయి సాగు చేసిన వారిపై గుర్తించి 41 కేసులు నమోదు చేసి 70మందిని అరెస్టు చేశాం. బంగారు భవిష్యత్తు కలిగిన యువత డ్రగ్స్‌కు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దు. డ్రగ్స్ నివారణపై అవగాహన ర్యాలీలు చేపట్టడంతో పాటు వివిధ చోట్ల అవగాహన కల్పిస్తున్నాం. మరోపక్క జిల్లాలో దొంగతనాలను నివారిస్తున్నాం. పట్టణ శివారులోనూ నిఘాను పటిష్టం చేశాం. వీటితో పాటు సైబర్ నేరాలను నివారించేందుకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం. వీటిలో ఇప్పటి వరకు 45 కేసులు నమోదు చేసి రూ.4లక్షల వరకు రికవరీ చేశాం. రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించేలా చర్యలు చేపడుతున్నాం. ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో రోడ్‌సేఫ్టీ బోర్డులు పెట్టి ముందస్తు సూచనలు చేస్తున్నాం. నేరడిగొండ మండలం కుప్టి వద్ద ఇది వరకు అనేక ప్రమాదాలు జరిగాయి. హాట్‌స్పాట్‌లను గుర్తించి జిగ్‌జాగ్ పద్ధతిలో డ్రమ్స్ పెట్టడం, సైన్‌బోర్డులు పెట్టడం, రంబుల్‌స్ట్రిప్స్ వేయడంతో పాటు వాహనాల వేగాన్ని నియంత్రించేలా ముందస్తు సూచనలు చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నాం.

డీడీఆర్ఎఫ్‌తో ప్రమాదాల నివారణ

ప్రతి ఏటా వర్షాకాలంలో వాగులు పొంగడం వరదలు రావడం మూలంగా అనేక మంది జనాలు చిక్కుకుపోతున్న సందర్భాలున్నాయి. ప్రాణ, ఆస్తి నష్టం సంభవించేందుకు ఆస్కారం ఉంటుంది. వీటిని నివారించాలనే ఉద్దేశంతో ములుగు జిల్లాలో ఎస్పీగా పనిచేసిన కాలంలో జిల్లా విపత్తుల నివారణ బృందం(డీడీఆర్ఎఫ్)ను ఏర్పాటుచేశాం. ఇక్కడ కూడా అధిక వర్షాల కారణంగా వరదకు గురవుతున్న ప్రాంతాలు అధికంగా ఉంటాయి. దీంతో ఇక్కడ కూడా అలాంటి బృందాన్ని ఏర్పాటుచేయాలని భావించి అంకురార్పణ చేశాం. వీటితో పాటు వాగుల వద్ద ఎవరూ దాటకుండా పోలీసులను కాపలా పెట్టాం. వీటితో పాటు డయల్ 100కు వస్తున్న ఫిర్యాదులకు సైతం పోలీసులు వేగంగా స్పందిస్తున్నారు. నెట్ వర్క్‌లేని ప్రాంతాల్లో కొంత జాప్యం జరుగుతున్నా.. మిగితా ప్రాంతాల్లో కేవలం 10నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకునేలా చర్యలు చేపడుతున్నాం. ప్రజల్లోనూ ఈ సేవలపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రస్తుతం రోజుకు 40 నుంచి 50వరకు ఫోన్లు వస్తున్నాయి. ప్రజల రక్షణ కోసం పోలీసుశాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుంది. పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఎస్పీ వివరించారు.



అలుపెరగని అమరజీవి కొండా లక్ష్మణ్ బాపూజీ

నవతెలంగాణ - వాంకిడి

దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరగాని పోరాటం చేసిన సమరయోధుడు, ఉమ్మడి రాష్ట్రంలో అనేక పదవులు చేపట్టిన మహనీయుడు ఆచార్య కొండలక్ష్మణ్ బాపూజీ, చిన్నతనం నుంచే ఉద్యమాల వైపు ఆకర్షితుడై, అట్టడుగు వర్గాల్లో చైతన్యం కలిగించిన ఆయన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన వీరుడు, ఉద్యమానికి బాసటగా నిలిచి కొండలక్ష్మణ్ బాపూజీ పేరు వినగానే ఒకే సమయంలో నిరంకుశ వ్యతిరేకంగా నినదించిన గొంతు గుర్తుకోస్తుంది. నిజాం నిరంకుశంపై కన్నెర్రజేసిన తెలంగాణ ప్రాంత ప్రజల కోసం జెండా పట్టిన ఆయనను ఒక్క కొండలక్ష్మణ్ బాపూజీకే సాధ్యమైందన్నారు. పుట్టిన గడ్డ తెలంగాణ విముక్తి కోసం నిజాం సర్కారుతో సాయుధ పోరాటానికి దూకిన ఆయన కడవరకు ఉద్యమ బాటను వీడలేదు. సెప్టెంబర్ 2012, 21న ఆయన తుదిశ్వాస విడిచారు.

రాజీలేని పోరాటం...

ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ తమయొక్క విద్యార్థి దశ నుండే కొండ లక్ష్మణ్ బాపూజీ భారతీయ జాతీయ ఉద్యమానికి ప్రభావితమయ్యారు. ముఖ్యంగా గాంధీజీతో స్ఫూర్తి పొందారు. 1938లో జరిగిన పౌర హక్కుల ఉద్యమాలతో పాటు సత్యాగ్రహంలో పాల్గొని తొలిసారిగా హైదరాబాద్‌లోని పుత్లీబోని వద్ద తొలిసారిగా అరెస్టయ్యారు. ఆ సమయంలో అప్పుడే రాజుకుంటున్న వందేమాతారం ఉద్యమానికి ఆకర్షితులై కొండ లక్ష్మణ్ బాపూజీ చురుకైన పాత్ర పోషించారు. 1940లో ఆంధ్ర మహాసభలో చేరి ప్రచారం చేశారు. ఆ సమయంలో తెలంగాణ ప్రాంతంలో జరుగుతున్న రజాకార్ల ఉద్యమాలు మొదలు కావడంతో బహిరంగ ఉద్యమాల్లో పాల్గొనే అవకాశం ఉండేది కాదు. దీంతో ఒకవైపు జాతీయ ఉద్యమంలో పాల్గొన్నారు.

ఆయన స్వస్థలం వాంకిడి...


బాపూజీ స్వస్థలం అప్పటి హైదరాబాద్ సంస్థానంలోని ప్రస్తుత మహారాష్ట్రలోని రాజూరా గ్రామం. 1915, సెప్టెంబర్ 27న ఆయన హైదరాబాద్ జిల్లా ఆసిఫాబాద్ సమీపంలోని ఇప్పటి వాంకిడి మండలంలోని మేనత్త ఇంట్లో జన్మించారు. అమ్మకు బాపూజీ చివరి సంతానం. కొండ లక్ష్మణ్ బాపూజీకి ముగ్గురు సోదరులు, ఒక సోదరి ఉన్నారు. చిన్న తనంలోనే తల్లి మృతి చెందడంతో మేనత్త వద్దనే పెరిగాడు. ఆయన ఐదు సంవత్సరాల వయస్సులో తండ్రితో పాటు మహారాష్ట్రలోని రాజూరాకు వెళ్లారు. కొండ లక్ష్మణ్ బాపూజీ తండ్రి రాజూరాలో పోస్టుమాన్‌గా పనిచేసేవాడు. కొండ లక్ష్మణ్ బాపూజీ ప్రాథమిక విద్య వాంకిడి, ఆసిఫాబాద్‌లో గడిచింది. హైదరాబాద్‌లో న్యాయశాస్త్ర విద్యను అభ్యసించారు. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం ఇచ్చి వారికి అండగా నిలిచారు. వారి తరపున కేసులు వాధిస్తూ న్యాయ పోరాటం చేశారు. ఈ విధంగా నిజాం వ్యతిరేక పోరాటాల్లో భాగస్వాములు అయ్యారు. నిజాం ప్రభువులు ప్రోత్సహించిన రజాకార్ల దౌర్జన్యాలు బాహాటంగా నిరసించారు. నిజాం పాలన కబంద హస్తాల నుండి బయటపడినప్పుడే తెలంగాణకు విముక్తి అని భావించారు.

ఉద్యమంలో చురుకైన పాత్ర...

తొలి దశలోనే కొండ లక్ష్మణ్ బాపూజీ ఉద్యమాల్లో చురుకైన పాత్ర 1938లో పౌర హక్కుల ఉద్యమం, 1940లో ఆంధ్ర మహాసభ ఉద్యమంలో, భారత స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా 1942లో క్విట్ ఇండియా ఉద్యమం. 1952లో నాన్‌ముల్కి ఉద్యమం, 1969లో తెలంగాణ సాధన ఉద్యమం, 1996లో మళ్లీ దశ తెలంగాణ ఉద్యమం వంటి ఎన్నో పోరాటాల్లో పాల్గొన్నారు. 1947లో డిసెంబర్ నాలుగున నిజాం కాన్వాయిపై బాంబు వేయడం, కాసిం రజ్వీ సాగిస్తున్న దురంగతాలకు వ్యతిరేకంగా పోరాటం ఆయనకే సొంతం. క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా హబిట్స్‌లోని బ్రిటీష్ పోస్టాఫీస్, కోటిలోని బ్రిటీష్ రెసిడెన్సిపై బాపూజీ జాతీయ జెండాను ఎగరవేయడంలో అప్పట్లో సంచలనం సృష్టించింది.

రాజకీయాల్లోనూ...

రాజకీయాల్లోనూ, ప్రజా ఉద్యమాల్లోనూ తనదైన ముద్ర వేశారు కొండ లక్ష్మణ్ బాపూజీ. 1952లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన దామోధర్ సంజీవయ్య, కాసు బ్రహ్మానంద రెడ్డి మంత్రి వర్గంలో కూడా పనిచేశారు. రెండుసార్లు మంత్రిగా, ఒకసారి డిప్యూటి స్పీకర్‌గా పనిచేశారు. 17 సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా



బాపూజీగా కొనసాగడం విశేషం. 1969లో ఉవ్వెత్తు ఎగిసిన తెలంగాణ ఉద్యమానికి మద్ధతుగా దీక్షలు చేయడం అప్పట్లో సంచలనం సృష్టించింది. తెలంగాణ ఉద్యమం తెరపైకి వచ్చినప్పుడల్లా ఆయన తనవంతుగా ప్రతిస్పందించే వారు. పదవుల కన్న ఆశయ సాధన ముఖ్యంగా తన పాత్ర పోషించారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, సీనియర్ నేతగా కాంగ్రెస్ పార్టీలో తన ప్రభావాన్ని చూపగలిగిన శక్తి వంతుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ.

ముఖ్యమైన ఘనటలు...

హైదరాబాద్ సంస్థానంలో విలీనం చేయాలనే ఉద్యమం కారణంగా 13 సార్లు అరెస్టు. 1950లో హైదరాబాద్‌లో బీసీ సంఘాన్ని స్థాపించి బీసీల అభివృద్ధికై అహర్నిషలు కృషి చేశారు. 1957-60 వరకు ఉమ్మడి రాష్ట్ర క్యాబినెట్‌లో డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. 1960-62 వరకు దామోధర్ సంజీవయ్య మంత్రివర్గంలో పలు కీలక శాఖలను నిర్వహించారు. 1967 నుండి 1969 వరకు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన కాసు బ్రహ్మానంద రెడ్డి మంత్రి వర్గంలో కొండ లక్ష్మణ్ బాపూజీ కార్మిక శాఖ మంత్రిగా, సమాచార శాఖ మంత్రిగా పనిచేశారు. 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కొండ లక్ష్మణ్ బాపూజీ చురుకుగా పాల్గొని తెలంగాణ కోసం ఆయన తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. అదే సమయంలో అప్పటి ప్రభుత్వం కొండ లక్ష్మణ్ బాపూజీని అరెస్టు చేసి రాజమండ్రి జైలుకు పంపించారు.

సంక్షేమం బాగుంది..అభివృద్ధి కొంతుంది..!

(మొదటి పేజీ తరువాయి)

మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్తు సదుపాయం, రూ.500గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ రూ.10లక్షలు పెంపు వంటి పథకాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయి. కానీ దీర్ఘకాలికంగా ఉపయోగపడే అభివృద్ధి పనులు మాత్రం జరగకపోవడం జిల్లావాసులను నిరాశకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా ఇక్కడ ఆశించిన స్థాయిలో పరిశ్రమలు లేకపోవడం..ఉన్న వాటి పరిస్థితి అగమ్యగోచరంగా మారగడం, కొన్ని మూతపడటం వంటి పరిణామాలు అనేక మందికి ఉపాధిని దూరం చేశాయనే అభిప్రాయం ఉంది.



మైదానం భేష్..ఏజెన్సీలో అధ్వాన్నం..!

ఉమ్మడి జిల్లాలో తూర్పు ప్రాంతంలో కొంత అభివృద్ధి కనిపిస్తున్నా.. పశ్చిమ జిల్లాలో మాత్రం ఆశించిన స్థాయిలో కనిపించడం లేదు. మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలోని కొంత ప్రాంతంలో సింగరేణి గనులు ఉండటం, దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు రైల్వేవ్యవస్థ, తాజాగా జాతీయ రహదారి అందుబాటులో ఉండటం మూలంగా ఇక్కడి ప్రాంతాలు కొంత అభివృద్ధి సాధించేందుకు దోహదం చేశాయి. వీటితో పాటు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలోనూ మైదాన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు కొంత మెరుగ్గా ఉన్నా..ఏజెన్సీ ప్రాంతంలో మాత్రం లేకపోవడం అక్కడి ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేస్తున్నాయి. ఈ రెండు జిల్లాలను కలుపుతూ వెళ్లే జాతీయ రహదారి సౌకర్యం ఉంది. దీని వెంట పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుచేస్తామని ప్రభుత్వాలు చెబుతున్నా కార్యాచరణకు నోచుకోవడం లేదు. ఆదిలాబాద్‌లో సీసీఐ వంటి పరిశ్రమ మూతపడటం, విమానయానం దరి చేరకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతంలో ఇప్పటికీ అనేక గ్రామాలకు అనుసంధాన రోడ్లు లేకపోవడం.. వాగులపై వంతెనలు లేకపోవడం వంటి పరిణామాల కారణంగా ప్రజల జీవన పరిస్థితులు దుర్భరంగా మారాయి. ఇప్పటికే అనేక గ్రామాలకు కిలోమీటర్ల కొద్ది కాలినడక వెళ్తే గాని ఊరు చేరుకోలేని పరిస్థితి ఉంది.

విద్యా, వైద్యం మెరుగు..!

ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వాలు చేపట్టిన కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు సత్ఫలితాలిస్తున్నాయి. ముఖ్యంగా ఆదిలాబాద్‌లో ఇది వరకే రిమ్స్ ఆస్పత్రి ప్రారంభించగా..వేలాది మందికి వైద్య సేవలు లభిస్తున్నాయి. మిగితా మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాలోనూ కొత్తగా మెడికల్ కళాశాలలు ఏర్పాటుచేయడంతో మెరుగైన వైద్య సేవలు లభించేందుకు ఆస్కారం ఏర్పడుతోంది. కానీ వైద్యులను నియమించాల్సిన అవసరం ఉంది. మరోపక్క సర్కారు విద్యను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామంగా మారింది. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట నూతన భవనాలు, ఇతరాత్ర మౌళిక సదుపాయాలను కల్పించగా.. కొత్తగా టీచర్ల నియామకానికి డీఎస్సీ నిర్వహించింది. వీటితో పాటు కొన్నేండ్ల నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు సైతం అధికంగా రావడంతో వేలాది మంది విద్యార్థులకు వసతితో కూడిన నాణ్యమైన విద్య లభిస్తోంది.

ప్రభుత్వం దృష్టిసారిస్తే మేలు

ఉమ్మడి జిల్లా అడవుల జిల్లానే కాదు..అపారమైన వనరులు కూడా ఉండటం సానుకూలాంశం. ఇక్కడ వివిధ రకాల ఖనిజాలతో పాటు పరిశ్రమల స్థాపనలకు అవసరమైన అనుకూలమైన భూములు ఉన్నాయి. ఇక్కడ పత్తి, టమాట వంటి పంటలు అధికంగా పండుతున్న దృష్ట్యా టెక్స్‌టైల్ పార్కుతో పాటు టమాట జ్యూస్, ఫుడ్ ప్రాసెస్ యూనిట్లు వంటి పరిశ్రమలు నెలకొల్పుతామని ప్రభుత్వం ప్రకటించినా కార్యరూపం దాల్చలేదు. పత్తి ఆధారిత పరిశ్రమలు స్థాపించేందుకు అనేక అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వాలు దృష్టిసారించి పరిశ్రమల స్థాపిస్తే జిల్లాలో వేలాది మంది యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించేందుకు ఆస్కారం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

యోధుల సమరం..స్వాతంత్ర్య ఫలం..!

- బానిస బతుకులకు వ్యతిరేకంగా తీవ్రమైన పోరు
- నిజాం సైన్యాలతో వీరోచితంగా పోరాడిన జిల్లావాసులు
- ఆనాటి పోరాటంలో అనేక మంది అమరులు
- వారి త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛావాయువులు



బానిస బతుకులకు వ్యతిరేకంగా...మన స్వాతంత్ర్యం మనకివ్వాలని దేశవ్యాప్తంగా బ్రిటీషు వారితో పోరాటం జరుగుతుండగా.. ఇక్కడ మాత్రం వారి ఆధీనంలోని నిజాం సర్కారుపై యుద్ధం జరుగుతోంది. ఈ ప్రాంతంలో అరాచకాలకు పాల్పడుతున్న నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జనం తిరుగుబాటు చేశారు. రజాకార్లను తరిమికొట్టడమే లక్ష్యంగా తెలంగాణ ప్రాంతంలో సాయుధ పోరాటం చేపట్టారు. ఈ వీరోచిత పోరాటంలో ఉమ్మడి జిల్లాకు చెందిన అనేక మంది వీరులు స్వయంగా పాల్గొన్నారు. కమ్యూనిస్టు యోధులు పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, చంద్ర రాజేశ్వర్‌రావు, రావి నారాయణరెడ్డి, మగ్దుం మోయినొద్దీన్‌లను స్ఫూర్తిగా తీసుకున్న ఉమ్మడి జిల్లావాసులు కదనరంగంలోకి దిగారు. దేశమంతా 15ఆగస్టు 1947లో స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణకు మాత్రం రాలేకపోయింది. అప్పటికి ఈ ప్రాంతం నిజాం సర్కారు ఆధీనంలో ఉండటంతో ఇంకా పోరాటం కొనసాగింది. నాటి పోరాటంలో అమరులైన వారి త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్య ఫలాలు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

బ్రిటీషు ప్రభుత్వ కబంధహస్తాల్లో నలుగుతున్న దేశానికి స్వాతంత్ర్యం కావాలని అనేక మంది వీరులు పోరాడారు. దేశమంతా బ్రిటీషువారితో పోరాడుతుంటే..మన తెలంగాణలో మాత్రం వారి ఆధీనంలో ఉండే నిజాం సర్కారుతో పోరాడాల్సిన పరిస్థితి వచ్చింది. నిజాం ప్రభుత్వ హయాంలో జరిగిన ఆకృత్యాలు జిల్లావాసులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసేవి. పండించిన పంటలకు శిస్తు వసూలు చేస్తూ నోటికాడ బుక్కను లాగేసుకునేవారు. కనీసం స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు కూడా ఉండేవి కావు. నిజాం ప్రభుత్వ సైన్యం రజాకార్ల దౌర్జన్యాలతో బతకడమే కష్టంగా మారింది. ఎవరైనా ఎదిరిస్తే రజాకార్లు గుర్రాలతో దాడులు చేసేవారు. మహిళల పరిస్థితి మరీ దయనీయంగా ఉండేది. సింగరేణి కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా బలవంతంగా గనుల్లోకి పంపించేవారు. ఆ సమయంలో రక్షణ చర్యలు అంతగా లేకపోవడంతో కారుచీకట్లలో మట్టిపెల్లలు కూలీ అనేక మంది కార్మికులు మృత్యువాతపడ్డారు. కార్మికులపై రజాకార్లు, బ్రిటీషు సైన్యం చేస్తున్న అరాచకాలను భరించలేక కార్మికులకు మద్ధతుగా శేషగిరిరావు, రంగయ్య, పాపయ్య పోరాటం సాగించి వారి తుపాకీ తూటాలకు బలయ్యారు. వీరితో పాటు అనేక మంది ఉమ్మడి జిల్లా పోరాట యోధులు కదనరంగంలోకి దూకారు. రెండేండ్ల సాగించిన త్యాగధనుల పోరాటం ఫలితంగా నిజాం ప్రభుత్వం లొంగిపోయింది. హైదరాబాదు సంస్థానంగా ఉన్న తెలంగాణ ప్రాంతం భారతదేశంతో విలీనమైంది.

పోరాటంతోనే విముక్తి..!

సాయుధ పోరాటంలో అనేక మంది ఉమ్మడి జిల్లా వాసులు అనేక మంది స్వయంగా పాల్గొన్నారు. నిజాం ప్రభుత్వం దౌర్జన్యాలపై ఎదురొడ్డి పోరాడారు. ఆదిలాబాద్ జిల్లాలో రాంకిషన్ శాస్త్రి, కస్తాల రాంకిష్టు, డా.బొల్లన్‌వార్, పోతుగంటి పోశెట్టి, గాలిపెల్లి రాములు, నరాల నారాయణ, గుండావార్ సదాశివ్, పండరినాథ్, శివ్వన్నయాదవ్, వన్నెల హన్మంతు, వన్నెల ఎల్లన్న, యధువంశీ, దేవిదాస్ తదితరులు పోరాటం నిర్వహించారు. నిజాంపై పోరాటంలో కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కూడా చరిత్ర పుటల్లో నిలిచిపోయింది.ఈ జిల్లా నుంచి పైకాజీ రామచంద్రారావు, రాంచందర్‌రావు అన్నాజీ, కొండా లక్ష్మణ్‌బాపూజీ, చీల శంకర్, చీల విఠల్, కొంద్ర శంకర్, ఎ.రేవయ్య, ఎ.శంకరయ్య, బాపూజీ, వామన్‌రావు, బి.వెంకటేషం, టి.తిరుపతితో పాటు మరికొందరు పోరాట యోధులుగా నిలిచారు. వీరితో పాటు నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మన్యం వీరుడు కొమురంభీం, రాంజీగోండ్‌లు చరిత్రలో యోధులుగా నిలిచిపోయారు. నిజాంను గద్దె దింపడంతో నిర్మల్ జిల్లా ప్రత్యేకతను సంతరించుకుంది. నిర్మల్ ప్రాంతంలో నిజాం సర్కారు అరాచకాలకు అంతులేకుండా పోయింది. ఈ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన సాయుధపోరాట యోధులు వెయ్యి మందిని నిజాం, బ్రిటీషు సర్కారు మర్రి చెట్టుకు ఉరి తీసింది. ఈ అమానుష ఘటనపై జిల్లావాసులు ఇప్పటికీ చర్చించుకుంటారు. వీరితో పాటు మంచిర్యాల జిల్లాలోనూ అనేక మంది పోరాటం సాగించారు. వీరితో పాటు వనమామలై వరదాచార్యులు, కేశవులు, ఎ.రాజారెడ్డి,కుమార్ పోశెట్టి, చరణ్‌దాస్, గంగారాం, గడ్డం నానయ్య, వనపర్తి దుర్గయ్య, పుత్కూర్ రాజుగౌడ్, కె.కిష్టయ్య వంటి అనేక మంది ఉమ్మడి జిల్లావాసులు సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించారు. వీరందరి త్యాగ ఫలితంగానే నాడు తెలంగాణ ప్రాంతం నిజాం ప్రభుత్వ బానిస సంకెళ్ల నుంచి విముక్తి కాగలిగిందని చరిత్ర చెబుతోంది. ఆగస్టు 15నాటికి అనేక సంస్థానాలు దేశంలో విలీనం కాగా.. నిజాం సర్కారు విలీనం కాలేదు.అప్పటికే కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో పోరాటం తీవ్రం కావడం.. వల్లబాయ్ పటేల్ సైన్యాలు సైతం ఈ ప్రాంతంలోకి రావడం.. నిజాం సర్కారుతో యుద్ధం చేయడంతో చివరకు నిజాం లొంగిపోవడంతో ఇక్కడా స్వాతంత్ర్య ఫలాలు ప్రజలకు దక్కినట్లయింది.

ఐటీడీఏకు పూర్వ వైభవం దక్కేనా..?

- కొన్నేండ్లుగా నిధుల కొరతతో తీవ్ర ఇబ్బందులు
- సంక్షేమ పథకాలు తప్పితే..కనిపించని సమగ్ర అభివృద్ధి
- తాజాగా గిరిజన కార్పొరేషన్‌కు రూ.17వేల కోట్లు కేటాయింపు
- సంస్థను పరిపుష్టి చేస్తామని ప్రభుత్వహామీతో సర్వత్రా హర్షం

ఆదివాసీ గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపాల్సిన సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ) గత వైభవం కోసం ఎదురుచూస్తోంది. ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన ఈ సంస్థ కొన్నేండ్లుగా నిధులు లేక నీరసించిపోతోంది. ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అందుతున్నా.. క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులు మాత్రం పడకేశాయి. మరోపక్క ప్రతి ఏటా అర్హులైన ఆదివాసీ గిరిజనులకు దక్కాల్సిన రుణాలు,ఇతరాత్ర ప్రయోజనాలు కూడా దూరమవుతున్నాయి. విద్యా, వైద్యానికి సైతం అంతగా ప్రాధాన్యం దక్కడం లేదు. గత ప్రభుత్వంలోనూ నిధులు కేటాయింపులు చేసినా వీటిలో అధికంగా మైదాన ప్రాంతాలకు మళ్లించినట్లు ఆరోపణలున్నాయి. దీంతో ఆదివాసీ గిరిజనుల్లో వ్యక్తమవుతోంది. తాజాగా ప్రభుత్వం గిరిజన కార్పొరేషన్‌కు బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించింది. ఇటీవల జిల్లాకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఐటీడీఏను అభివృద్ధి చేస్తామని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సంస్థను పరిపుష్టం చేస్తామని భరోసా ఇవ్వడంతో ఆదివాసీ గిరిజనుల్లో హర్షం వ్యక్తమవుతోంది.



నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆదివాసీ గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం ఐటీడీఏ ఏర్పాటుచేసింది. 1975లో ఈ సంస్థను ఏర్పాటుచేసినా ఇప్పటి వరకు గిరిజనుల బతుకుల్లో పూర్తిగా మార్పులు రావడం లేదు. ఇప్పటికీ గిరిజన గూడేలు,తాండలు తాగునీటికి, కనీస వసతులకు నోచుకోవడం లేదు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వాల నుంచి వస్తున్న నిధులు పక్కదారి పట్టడం.. వీటిని సైతం మైదాన ప్రాంతాలకు మళ్లించడం మూలంగా ఏజెన్సీ ప్రాంతాలు సౌకర్యాలకు నోచుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. వైద్యం మెరుగుపడిందని చెబుతున్నా ఏటా సీజనల్ వ్యాధులు చుట్టుముడుతున్నాయి. అనేక మంది వివిధ రకాల విష జ్వరాలతో విలవిల్లాడుతున్నారు. ఏటా కొందరు జ్వరాలతో మరణిస్తున్న సందర్భాలు చోటుచేసుకుంటున్నాయి. గతంలో యువతకు ఉపాధి కోసం అందించిన ట్రైకార్ రుణాలు సైతం కొన్నేండ్ల నుంచి అందడం లేదు. గత ప్రభుత్వ హయాంలో సకాలంలో నిధులు రాక స్వీకరించిన దరఖాస్తులకు కూడా మోక్షం లభించలేదు. కార్పొరేషన్లు నిర్వీర్యం కావడంతో రుణాలు లభించని పరిస్థితి ఉండేది.

ఐటీడీఏ పరిధి ఇది..!

గిరిజనులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ కేంద్రంగా 1975లో ఐటీడీఏ(సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ)ను ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి గిరిజనులు వివిధ రంగాల్లో రాణించేందుకు ఐటీడీఏ తీవ్రంగా కృషి చేస్తూ వస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఐటీడీఏ ప్రాంతం 6138 చదరపు కిలో మీటర్లలో వ్యాపించి ఉంది. ఏజెన్సీ ప్రాంతంలో 2011 జనాభా లెక్కల ప్రకరాం 4,95,794 గిరిజనులున్నారు. (ప్రస్తుతం జనాభలో పెరిగి ఉండవచ్చు). 2,63,515 మంది గోండులు, 1,12,793 మంది లంబాడాలు, 26,029 మంది ప్రధాన్‌లు, 5,206 నాయక్‌పోడ్‌లు, 1,735 మంది ఎరుకల, కోయలుండగా, ఇతరులు 30,739 మంది, 38,176 మంది కొలాం, 2,231 మంది తోటి, 15,370 మంది మన్నేవార్లున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 5 షెడ్యూల్ మండలాలు, 27 పాక్షిక షెడ్యూల్ మండలాలున్నాయి.

ఇప్పటికైనా పరిస్థితులు మెరుగయ్యేనా..?

నిధులు లేక నీరసించిన ఐటీడీఏకు జవసత్వాలు కల్పించే దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటోంది. ఇప్పటికే గిరిజన కార్పొరేషన్‌కు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.17వేల కోట్ల నిధులు కేటాయించింది. వీటిని సక్రమంగా ఖర్చు చేసి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి బాటలు వేయాలని గిరిజనులు కోరుతున్నారు. ఇప్పటికీ అనేక ఆశ్రమ పాఠశాలల్లో కనీస వసతులు లేవు. మెస్ బిల్లులు రూ.కోట్లలో పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం కూడా లభించని పరిస్థితి కనిపిస్తోంది. ఉట్నూర్‌తో పాటు వివిధ మండలాల్లోని జిల్లా ఆస్పత్రితో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిస్థాయిలో వైద్యులు,సిబ్బంది లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయి. ముఖ్యంగా రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. గ్రామాలకు అనుసంధాన రోడ్లు లేకపోవడం.. అనేక వాగులపై వంతెనలు లేకపోవడంతో వర్షాకాలంలో వాటిని దాటలేక గిరిజన గూడేలు, తాండలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. అత్యవసరంలో కనీసం ఆస్పత్రికి కూడా వెళ్లలేని పరిస్థితి ఉంది. ముఖ్యంగా గ్రామాల్లోనూ అంతర్గత సీసీ రోడ్లు లేకపోవడం.. ఇతరాత్ర మౌళిక వసతుల లేమి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు ఖర్చు చేయడమే కాకుండా..అర్హులైన వారికి రుణాలు అందించడం,వ్యవసాయానికి దన్నుగా నిలవడం, విద్యుత్ సౌకర్యం కల్పించాల్సి ఉంటుంది. ముఖ్యంగా పోడు హక్కుపత్రాల్లో తప్పులు దొర్లడం మూలంగా అనేక మంది గిరిజనులు ప్రభుత్వ ప్రయోజనాలకు దూరమవుతున్నారు. వీటితో పాటు విరాసత్ పట్టాల పంపిణీ ప్రక్రియ నిలిచిపోయింది. ఈ సమస్యను కూడా త్వరగా పరిష్కరించాలని గిరిజనులు కోరుతున్నారు.

స్వాతంత్ర్య ఫలాలు కొందరికే దక్కాయి

- దర్శనాల మల్లేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78ఏండ్లు కావస్తున్నా ప్రజలందరికీ స్వాతంత్ర్య ఫలాలు సమానంగా దక్కడం లేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నవతెలంగాణతో ముచ్చటించారు. ఆయన చెప్పిన వివరాలివి..

స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో 20 మంది బడా పెట్టుబడి దారుల దగ్గర కేవలం రూ.300 కోట్లు మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం ఒక్క అదానీ దగ్గరే రూ.13 లక్షల కోట్లు కూడబడ్డాయి. అంబానీ కుమారుడి పెళ్ళికి రూ.5వేల కోట్లు ఖర్చు చేశారు. విమానాలను ప్రభుత్వానికి అమ్మేసిన టాటా తిరిగి ప్రభుత్వ విమానాలను కొనుగోలు చేశారు. ఇలా సంపద అంత కొంత మంది దగ్గర పోగుబడుతుంటే మరో పక్క ఆకలి సూచీలో దేశం 111వ స్థానంలో ఉంది. 80 కోట్ల మంది పేదరికంలో మగ్గుతున్నారు. నిరుద్యోగం పెరిగింది. కోట్లాది మంది ఉపాధి కోల్పోయి వీధిన పడుతున్నారు. భూములు, పరిశ్రమలు ప్రభుత్వ ఆధీనంలో ఉండాలన్న రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయానికి బిన్నంగా కొంత మందికే భూములు, పరిశ్రమలు దక్కాయి. ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటీకరణ చేస్తూ రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తున్నారు. విభజించు పాలించు అన్న బ్రిటిష్ సూత్రాన్ని పాటిస్తూ కులం, మతం ఆధారంగా ప్రజలను విడదీస్తూ పరిపాలిస్తున్నారు. ఇది నాటి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం. పాలకుల తీరుకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య స్ఫూర్తితో ప్రజలు ఉద్యమించాల్సిన అవసరం ఇంకా ఉందని ఆయన పేర్కొన్నారు.


నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
INDEPENDENCE DAY
9
నవతెలంగాణ
ANNIVERSARY CELEBRATIONS
ఎర్ర చంద్రశేఖర్
చైర్మన్, రాఘవేంద్ర విద్యా సంస్థలు
మాజీ జడ్పీటీసీ, జన్నారం
ఎర్ర సంపత్
కరస్పాండెంట్
ఎ. శ్రీనివాస్
ప్రిన్సిపల్, RLH School
బి.ఎ.వరప్రసాద్
Academic Director
హేమలత షిండే
Academic Dean
ఎ. లక్ష్మణ్
ప్రిన్సిపల్, RKJ College
RAGAVENDRA'S
LITTLE HANS
E/M HIGH SCHOOL
KARIMALA
JUNIOR COLLEGE
PONKAL, M: JANNARAM


నవతెలంగాణ
9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో..
ఉషోదయాన్ని నింపుతూ...
అనుదినం జన స్వరంగా
తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ...
పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి....
నవతెలంగాణ 9వ వార్షికోత్సవ మరియు
77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
మీ శ్రేయోభిలాషి - రెబ్బెన


ESTD:2013
SAGE SCHOOL E/M
A perceptive Place for Wisdom
NURSERY TO 10 TH CLASS
LEARN, PLAY & GROW TOGETHER
SCHOOL ADMISSION OPEN ENROLL NOW
నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
Behind Reliance Trends
New Bus Stand
CHENNUR
For Details Contact: 9866407205, 9963733566,


నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
మరియు
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
సుదమల్ల అశోక్ తేజ
మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు
మంచిర్యాల నియోజకవర్గం


నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
హఫీసోద్దీన్
ఎఫ్ఆర్ఓ - ఇందన్‌పల్లి
హేమలత
డీఆర్ఓ - కవ్వాల్
ఎం. రవి
ఎఫ్.ఎస్.ఓ - ఇందన్‌పల్లి
ఎ. హన్మంత్‌రావు
ఎఫ్.ఎస్.ఓ - బర్దన్‌పేట్
అటవీ రేంజ్ కార్యాలయం - ఇందన్‌పల్లి


స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
నవతెలంగాణ
ప్రజలకు, రైతులకు, నవ తెలంగాణపాత్రికేయులకు,
యాజమాన్యానికి, ప్రజలకు, నాయకులకు,
ఇతర అధికారులకు, నవతెలంగాణ 9వ వార్షికోత్సవ
మరియు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
దారావత్ ప్రవీణ్‌నాయక్
దివ్యశ్రీ ఫౌండేషన్ చైర్మన్
దివ్యశ్రీ ఫౌండేషన్


USHODAYA SCHOOL
Kotapally, Mancherial
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు


ప్రతి ఉదయాన.. ప్రతి హృదయంలో.. ఉషోదయాన్ని నింపుతూ...
అనుదినం జన స్వరంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రచురిస్తూ...
పరిష్కారం కోసం అలుపెరగని కృషి చేస్తున్న
నవతెలంగాణ యాజమాన్యానికి, పాత్రికేయులకు, సిబ్బందికి....
నవతెలంగాణ దిన పత్రిక 9వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
9th ANNIVERSARY
నవతెలంగాణ
టి. శ్రీనివాస్
అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్(పి.ఐ.సి)
ఎం. చంద్రశేఖర్
కార్యదర్శి
వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం - నిర్మల్


రాజర్షిషా
జిల్లా కలెక్టర్ ఆదిలాబాద్
నర్సయ్య గారు
ఆర్ అండ్ బి - ఈఈ
ఆదిలాబాద్
ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు, నాయకులకు,
ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, రైతులకు,
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ఆర్ అండ్ బి ఈఈ కార్యాలయం - జి॥ ఆదిలాబాద్


మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు,
నాయకులకు, మాదిగ హక్కుల దండోర కార్యకర్తలకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
లింగంపల్లి వెంకటేష్
మాదిగ హక్కుల దండోర మంచిర్యాల జిల్లా అధ్యక్షులు

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని రుయ్యాడి గ్రామానికి చెందిన గోక సంజీవరెడ్డి గుండెపోటుతో కొద్దిరోజుల క్రితం మరణించగా ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బుధవారం పరామర్శించారు. సంజీవరెడ్డి మరణానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ ఖానాపూర్ ఇన్‌చార్జి బుక్య జాన్సన్, పార్టీ నాయకులు కేదారేశ్వర్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, తోట వెంకటేష్ ఉన్నారు.



ఇథనాల్ ఫ్యాక్టరీతో ఇబ్బందులు లేకుండా చూస్తాం

నవతెలంగాణ-నిర్మల్

ఇథనాల్ ఫ్యాక్టరీతో ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో దిలావర్‌పూర్, గుండంపెల్లి గ్రామస్థులు ఫ్యాక్టరీ నిలిపివేయాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇథనాల్ ఫ్యాక్టరీతో ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఎటువంటి పనులనైనా ప్రోత్సహించబోమని తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణంపై ఆర్డీవో, తహసీల్దార్ల బృందం దర్యాప్తు జరిపి నివేదిక అందజేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు కలెక్టర్ తెలిపారు.



జెండా పండగకు సర్వం సిద్ధం

- వేడుకలకు ముస్తాబైన పరేడ్ మైదానాలు
- హాజరుకానున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. ఈ వేడుకలకు జిల్లా కేంద్రాల్లోని పోలీసు పరేడ్ మైదానాలు సిద్ధమయ్యాయి. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఆయా జిల్లాలకు పతాకావిష్కరణ చేసేందుకు ప్రభుత్వం జిల్లాల వారీగా ప్రజాప్రతినిధులకు బాధ్యతలు అప్పగించింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించే ఈ వేడుకలకు ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ, మైనార్టీ సంక్షేమశాఖల ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించే వేడుకలకు శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్ హాజరుకానున్నారు. మంచిర్యాలలోని కలెక్టరేట్ మైదానంలో నిర్వహించే స్వాతంత్ర్య వేడుకలకు ప్రొటోకాల్, ప్రజాసంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ హాజరుకానున్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించే వేడుకలకు తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. వీరితో పాటు ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.

వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

ఉమ్మడి జిల్లా కేంద్రంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయా జిల్లాల అధికార యంత్రాంగాలు ఏర్పాట్లను పూర్తిచేశాయి. పరేడ్ మైదానాలను అలంకరించి ముస్తాబు చేశాయి. వారం రోజుల నుంచి వేడుకల నిర్వహణకు అవసరమైన కార్యాచరణ సిద్ధం చేసిన ఉన్నతాధికారులు వేడుకలకు తిలకించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. వివిధ శాఖల ద్వారా జరుగుతున్న ప్రగతి, ఆయా పథకాలను వివరిస్తూ ప్రత్యేకంగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. పాఠశాలల చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆయా శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రసంశాపత్రాలను అందించనున్నారు. మరోపక్క ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, వివిధ రకాల సంస్థలు సిద్ధమయ్యాయి. ఊరూరా జెండా పండగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు.



పీఓడబ్ల్యూ నూతన కార్యవర్గం ఎన్నిక



ఆదిలాబాద్‌టౌన్ : యాదవ సంఘ భవనంలో జరిగిన ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) జిల్లా ఏడవ మహాసభలు విజయవంతంగా ముగిశాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా హాజరైన పిఓడబ్ల్యూ ప్రధాన కార్యదర్శి అందే మంగ హాజరై మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలుగా పెర్క గంగమ్మ, ప్రధాన కార్యదర్శిగా దుర్గం కళావతి, ఉపాధ్యక్షులుగా మెస్రం లక్ష్మి, సహాయ కార్యదర్శిగా సుజాత, కోశాధికారిగా తారాబాయి, సభ్యులుగా గీత, సునిత, రాణి, క్రిష్ణవేణి, వర్ష, నీలమ్మను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. స్త్రీలపై పురుషాధిపత్యాన్ని ఆమోదించే ప్రభుత్వ మనువాద చర్యలను తిరస్కరించాలన్నారు. పోరాడి సాధించిన గృహహింస నిరోధక చట్టం, పని స్థలాల్లో లైంగిక వేధింపుల చట్టం లాంటివి కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని, మహిళలపై హింసకు కారణమైన మద్యం, గంజాయి, డ్రగ్స్‌ను తక్షణమే నిషేధించాలని, కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. కొత్తగా తెచ్చిన క్రిమినల్ చట్టాలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, ఆదివాసీ హక్కుల పోరాటాలపై దమనకాండను నిలిపివేయాలని, మోడీ ప్రభుత్వ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని తీర్మానాలు చేశారు. ఎన్నికైన జిల్లా కార్యవర్గంతో పిఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ ప్రమాణం చేయించారు.

సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా సంగీత



ఆదిలాబాద్‌టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల(ఎఫ్ఎసీ) ప్రిన్సిపాల్‌గా డాక్టర్ జె.సంగీత బాధ్యతలు స్వీకరించారు. గతంలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన డాక్టర్ అచ్చి శ్రీనివాస్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో ఉట్నూర్ కళాశాలలో పని చేసిన సీనియర్ అధ్యాపకురాలు జె.సంగీతను నియమిస్తూ కళాశాల విద్య కమిషనర్ దేవసేన ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్‌ను అధ్యాపకులు జగ్రామ్ అంతర్వేది, అరుణ్, శ్రావణి, శ్రీధర, సంతోష్‌కుమార్, మంజుల, చక్రవర్తి, రమాకాంత్, రవికిరణ్, అష్రఫ్‌అలీ, రాజ్‌కుమార్ సన్మానించి అభినందనలు తెలిపారు. గిరిజన బిడ్డగా ఏజెన్సీలో అష్టకష్టాల మధ్య చదువులు సాగించి టీచర్‌గా ప్రస్థానం ప్రారంభించి అంచలంచెలుగా ఎదిగి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించి పలువురికి స్ఫూర్తిగా నిలిచారు. నార్నూర్ మండలం భీంపూర్ గ్రామానికి చెందిన సంగీత బీఎస్సీ, బిజెడ్‌సి చేసిన తర్వాత ఎంబిబిఎస్ చేయాలని తపన పడ్డారు. కానీ అది సాధ్యపడకపోవడంతో ఉపాధ్యాయురాలిగా ప్రభుత్వ ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించారు. అనంతరం ప్రమోషన్లు పొందుతూ జూనియర్ లెక్చరర్‌గా బాధ్యతలు నెరవేర్చారు. తాజాగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతలు స్వీకరించడంతో ఆమెకు బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతి



హాజీపూర్ : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి అన్నారు. బుధవారం తహసీల్దార్ శ్రీనివాస్‌రావు దేశ్‌పాండేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎంఈఓ ఆఫీస్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో సర్వేలు చేయాలని, వర్షాకాలంలో హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సంక్షేమ హాస్టళ్ళ, గురుకులాలపై ఏసీబీ అధికారులతో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.

మండలాధ్యక్షుడిగా సిడాం మోతీరాం

కాసిపేట : నర్వాడే గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడిగా గోండుగూడెంకు చెందిన సిడాం మోతీరాం నియమితులయ్యారు. ఈ మేరకు నేషనల్ ప్రెసిడెంట్ పాండురంగ్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మోతీరాం మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.



మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలి

- నవతెలంగాణతో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ మున్సిపాలిటి అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తున్నాను..ప్రజలు కూడా తమ వంతుగా అభివృద్ధి కోసం పాటుపడలని ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ అన్నారు. ట్యాక్స్‌లు, వివిధ పన్నులు సకాలంలో చెల్లించడంలో పట్టణ ప్రజలు సహకరించాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. ముందుగా ఆదిలాబాద్ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

వ్యక్తిగతతో పాటు పరిసరాల పరిశుభ్రత అవసరం

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ యంత్రాంగం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. మున్సిపల్ యంత్రాంగం ఎన్ని రకాల చర్యలు తీసుకున్నా ప్రజలు కూడా కొన్ని జాగ్రత్తలు పాటించాలి. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఈ సీజనల్‌లో ఎక్కువ డెంగ్యూ వ్యాధి ప్రబలుతోంది. ఈ వ్యాధి దోమల ద్వారా వస్తుంది. మన పరిసరాల్లో నీరు నిల్వ ఉంటే అందులో ఈ దోమలు వృద్ధి చెందుతాయి. తద్వారా అవి మనకు కుట్టడంతో వ్యాధి ప్రబలే అవకాశముంది. అందుకని చుట్టు పక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

కొనసాగుతున్న మొక్కలు నాటే కార్యక్రమం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగింది. ఆ కార్యక్రమం ముగిశాక కూడా నిరంతర ప్రక్రియగా కొనసాగుతోంది. అలాగే ప్రభుత్వం వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటాలని లక్ష్యాన్ని నిర్దేశించింది. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యంలో దాదాపు 55శాతం మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. అలాగే ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం కూడా కొనసాగుతోంది. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత.

కుక్కలు, పశువుల బెడదపై చర్యలు

మున్సిపాలిటీ పరిధిలోని కాలనీల్లో కుక్కల బెడద పెరిగిపోయింది. కుక్కల బెడద నుండి కాపాడేందుకు చర్యలు చేపడుతున్నాం. కుక్కలను పట్టుకొని బంగారిగూడలో డంపింగ్ యార్డు వద్ద ఉన్న సెంటర్‌కు తరలించేందుకు చర్యలు చేపడుతున్నాం. వాటిని చూసుకోవడానికి ఒక వెటర్నరీ డాక్టర్‌ను చూస్తున్నాం. దీంతో కుక్కల బెడద తగ్గే అవకాశముంది. అలాగే రోడ్లపై పశువులు సంచరించడంతో ప్రమాదాలు జరిగే అవకాశముంది. పశువుల యజమానులకు ఎన్ని రకాలుగా చెప్పినా వారు వినడం లేదు. పశువులను పట్టుకోవడం, యజమానికి జరిమానా విధించడం మళ్లీ వాళ్ళు తీసుకెళ్లడం ఇదే జరుగుతోంది. ఇక నుండి పశువులు రోడ్లపై కనిపిస్తే వాటినే వేరే ప్రాంతానికి లేదా గోశాలకు అప్పగించే చర్యలు త్వరలోనే చేపడతాం.

విద్యుద్ఘాతానికి నిండు ప్రాణం బలి

- మృతుని బంధువులు, గ్రామస్తుల ఆందోళన





నవతెలంగాణ-ముధోల్

మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన షేక్ మగ్దుం(44) మంగళవారం రాత్రి విద్యుత్ స్తంభం సపోర్ట్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఇంటికి కరెంట్ రాకపోవడంతో స్తంభం వద్దకు వెళ్లగా తెగి ఉన్న సపోర్ట్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. కొడుకు తండ్రిని బతికించడానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. మృతదేహానికి బుధవారం భైంసా ఏరియా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అప్పటి వరకు కూడా విద్యుత్ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి రాలేదు. దీంతో మృతుని బంధువులు, గ్రామస్తులు చేసేదేమీ లేక స్థానిక పిప్రి ఎక్స్ రోడ్ వద్దకు వచ్చి రోడ్డుపై రాస్తారోకోకు దిగారు. ట్రాన్స్‌కో అధికారులు వచ్చేంత వరకు కదిలేది లేదని బైటాయించారు. రోడ్డుకు ఇరువైపులా భారీ స్థాయిలో వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న తహసీల్దార్ శ్రీకాంత్, సిఐ మల్లేష్, ఎస్సై సాయికిరణ్, బాసర ఎస్సై గణేష్ వచ్చి వారిని సముదాయించారు. వెంటనే భైంసా డివిజన్ విద్యుత్ శాఖ డీఈఈ శ్రీనివాస్‌రెడ్డిని రప్పించారు. దీంతో ఆందోళనకారులు డీఈఈతో వాగ్వాదానికి దిగారు. ఎట్టకేలకు ఆందోళనకారులను సముదాయించడంతో వారు ఆందోళన విరమించారు. అనంతరం సంఘటన స్థలాన్ని అధికారులు పరిశీలించారు. గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలను తీరుస్తామని డీఈఈ హామీ ఇచ్చారు. మృతుని కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

విడిపోయిన భార్యాభర్తలను కలిపిన ఎస్ఐ



నవతెలంగాణ-లోకేశ్వరం

మండలంలోని బాగపూర్ గ్రామానికి చెందిన దర్శనం నరేష్, అనిత దంపతులను ఎస్ఐ సక్రియా నాయక్ కలిపారు. నరేష్‌కు నగర్ గ్రామానికి చెందిన అనితతో 11 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి తేజశ్రీ, మిన్ను ఇద్దరు సంతానం. ఇటీవల భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు వచ్చాయి. గొడవతో భార్య పుట్టింటికి వెళ్లడంతో నరేష్ మత్తుకు బానిసయ్యాడు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎస్ఐ బుధవారం ఇద్దరిని పోలీస్‌స్టేషన్‌కు రప్పించి ఒక్కటి చేశాడు. శాలువాతో సన్మానించారు. విడిపోయిన భార్యాభర్తలను కలిపిన విషయం తెలుసుకున్న మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు ఎస్ఐకి చరవాణి ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.

పద్మల్ పురి కాకో ఆలయ అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని గుడిరేవు గోదావరి నది తీరాన గల పద్మల్ పురి కాకో ఆలయంలో బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవంగా భావించే కాకో ఆలయం దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధిగాంచిందన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులతో సమస్యలను చర్చించారు. ఆలయ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కుడిమెత సోము, స్థానిక నాయకులు మోహన్‌రావు, సలావుద్దీన్, చిట్ల మంజు భార్గవి, శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, గిరిజనులు పాల్గొన్నారు.

కోనో కార్పస్ చెట్లను తొలగించాలి



నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంతో పాటు నియోజకవర్గంలోని రోడ్డు డివైడర్‌ల మధ్యలో గల కోనో కార్పస్ చెట్లను తొలగించాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి, అడ్వకేట్ జగన్ మోహన్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో కోనో కార్పస్(ఏడాకులు) చెట్లను పట్టణ, పరిసర ప్రాంతాలలో డివైడర్స్ మధ్యన హరితహారం, సుందరీకరణ పేరుతో నాటారని అన్నారు. కానీ ఈ చెట్లు ప్రజల ఆరోగ్యానికి మంచిది కాదని చాలామంది పరిశోధకులు తెలియజేశారని వెల్లడించారు. ఆ చెట్లను తొలగించాలని ఆదేశాలు ఉన్నప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇవి ఆస్తమా వ్యాధిగ్రస్తులకు హానికరమని, జలుబు, దగ్గు, ఉబ్బసం, శ్వాసకోస రుగ్మతలు నమోదవుతున్నాయని అన్నారు. భూగర్భ జలాలు సైతం తగ్గుతాయని తెలిపారు. వీటిని చాలా రాష్ట్రాల్లో నిషేధించారని తెలిపారు. జిల్లాలో వీటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మహిళ కన్వీనర్ ఎసే లక్ష్మీ యాదవ్, నాయకులు రాయుడు, సలీం, గవన్కర్ కోమలి, బుజ్జమ్మ గుండోడి రాధ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో అనేక నష్టాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మాదకద్రవ్యాలతో అనేక నష్టాలున్నాయని, వాటి గురించి విద్యార్థి దశ నుంచే తెలుసుకుంటూ దూరంగా ఉండాలని జిల్లా సంక్షేమ అధికారి సబిత అన్నారు. బుధవారం జిల్లా సంక్షేమ శాఖ, వయోవృద్ధుల సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో నశముక్త్ భారత్‌లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాత హౌజింగ్ బోర్డులోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూఓ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మాదకద్రవ్యాల గురించి తెలుసుకుంటూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. భవిష్యత్తులో మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా ఉన్నత చదువులు చదివి రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చెడు వ్యసనాల వైపు పోకుండా నిత్యం పుస్తకాలు చదవాలని వయోవృద్ధుల సమాఖ్య అధ్యక్షుడు దేవిదాస్ దేశ్‌పాండే అన్నారు. నేటి యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సమాఖ్య నాయకులు చల్ల విజయ్‌బాబు, రాంకులకర్ణి, సత్యనారాయణ, కిషన్, బండారి దేవన్న, హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వైస్ చైర్మెన్‌గా వికాస్

లోకేశ్వరం : మండలంలోని హద్గాం గ్రామానికి చెందిన జోగ్దాండే వికాస్ పటేల్ నేషనల్ చైర్మన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మండల వైస్ చైర్మన్‌గా వికాస్ పటేల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వికాస్ పటేల్ మాట్లాడుతూ మండల ప్రజలు ఎలాంటి సమస్యలున్నా 8309328606కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.



LOST OF PASSPORT

I SHOAIB ALI KHAN S/O JAVEED ALI KHAN H.NO. 2-2-313 Ambedkar Nagar Khanapur Adilabad. Lost my original Passport Bearing NO. V3194579 while Shifting my House on 14.06.2024 if any body found Please inform me on above Address or Call on 7386831331.

విద్యార్థులకు ఐడీ కార్డులు పంపిణీ

నవతెలంగాణ-కుభీర్

మండలంలోని పల్సి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం అదే పాఠశాలలో పని చేస్తున్న గణితశాస్త్ర ఉపాధ్యాయుడు పురంశెట్టి సాయికుమార్, పాఠశాలకు చెందిన 120 మంది విద్యార్థులకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రయివేటు పాఠశాలలకు దీటుగా నిర్వహించడానికి కృషి చేస్తామని



అన్నారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. సేవా దృక్పథంతో ముందుకు వచ్చిన గణిత ఉపాధ్యాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్కంపూర్ ముంపు గ్రామాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని చిక్‌మాన్ ప్రాజెక్టు ముంపు గ్రామమైన లక్కంపూర్ గ్రామస్తులను ఆదుకోవాలని కోరుతూ మంగళవారం ఉట్నూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ గ్రామస్తులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం వైయస్సార్ చేతుల మీదుగా ప్రారంభించిన చిక్‌మాన్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అప్పుడు ఇచ్చిన హామీలను గత ప్రభుత్వం నెరవేర్చలేదని అన్నారు.



ఇప్పుడు కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమ ముంపు సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సీఎం దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రభాకర్, విజయ్, తిరుపతి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మావల మండలంలోని బట్టి సవర్గాం గ్రామపంచాయతీ పరిధిలోని తొమ్మిది ఎకరాల గవర్నమెంట్ భూమి ఉందని తహసీల్దార్ వేణుగోపాల్ కలెక్టర్ ఆదేశాల మేరకు పోల్స్ వేయడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ క్యాంప్ ఆఫీస్, ఎలీప్యాడ్, ఐటి టవర్ పక్కన ప్రభుత్వ భూమిలో పిల్లర్స్ వేయడం జరుగుతుందన్నారు. దుబ్బగుడాలోని మూడు ఎకరాలు గవర్నమెంట్ భూమిలో రాజీవ్ స్వగృహ, చెరువు ఐదు నుంచి ఆరు ఎకరాల భూమి ఉన్నట్లు తహసీల్దార్ తెలిపారు.

కొలాంగూడలో వైద్య శిబిరం

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని కొత్తపెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొలాంగూడ ఎస్సీ గూడలో బుధవారం వైద్య సిబ్బంది వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 33 మందిని పరీక్షించి, జ్వరం, జలుబు, దగ్గు, ఉన్న వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో హెల్త్ సూపర్‌వైజర్ చౌహాన్ చరణ్‌దాస్, వైద్య సిబ్బంది శ్యామక, ఈశ్వర్, నరేందర్, అంగన్వాడి దుర్గా, అనుసూయ, ఆశా నీలాబాయి, గ్రామ పటేల్ భీంరావ్ ఉన్నారు.

హర్ ఘర్ తిరంగా

నవతెలంగాణ-ఉట్నూర్

హర్ ఘర్ తిరంగా జెండాను ఎగిరవేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రాథోడ్ రితేష్ అన్నారు. బుధవారం స్థానిక అంబేద్కర్ చౌక్‌లో సామూహిక జనగణమన జాతీయ గీతం ఆలపించారు. ఈ కార్యక్రమానికి సీఐ మొగిలి, ఎస్సై మనోహర్, జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, బింగి వెంకటేష్, కాల్వ రవి, టేకం హరిప్రసాద్, సాడిగే రాజేశ్వర్, సడిగె రాజగోపాల్, రాథోడ్ శేషారావు, ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, అజీమోద్దీన్ వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పట్టణ ప్రజలు, గ్రామ పెద్దలు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

విద్యార్థుల వద్దకే అధ్యాపకులు

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని వడూర్ గ్రామంలో బుధవారం విద్యార్థులు కళాశాలకు రావడంలేదని కళాశాల సిబ్బంది గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థుల హాజరుశాతం తక్కువగా ఉందని, పిల్లలని కళాశాలకు పంపాలని అధ్యాపకులు స్వామి, అనిల్, నాగోరావ్, సుజాతా వివరించారు. కళాశాల ప్రారంభమై రెండు నెలలు గడిచిపోయినప్పటికి ఇంత వరకు విద్యార్థులు కళాశాలకు రావడం లేదని అన్నారు. దీనికి గాను కళాశాల సిబ్బంది విద్యార్థుల వద్దకు తామే వెళ్లాలనే వినూత్న కార్యక్రమం చేపట్టి ప్రతీ ఊరు సందర్శించి, తల్లిదండ్రులు పిల్లలను కళాశాలకు పంపించాలని కోరారు.

కాంగ్రెస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మండలంలోని యాపల్‌గూడలో బుధవారం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో జిల్లా చేనేత సంఘం అధ్యక్షులు అల్బెటి నాగన్న చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్, లోక ప్రవీణ్‌రెడ్డి, షేక్ ఖలీద్, బొమ్మకంటి రమేష్, బూర్ల శంకరయ్య, బండి దేవిదాస్ చారి, సుధాకర్‌గౌడ్, యెల్టీ భోజారెడ్డి, పోరెడ్డి కిషన్, సింగిరెడ్డి రామ్‌రెడ్డి, ఎంఏ షకీల్, జాఫర్ అహ్మద్ పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల అందజేత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలోని ఖండాల, పోతగూడ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్‌లను జిల్లా కలెక్టర్ రాజర్షిషా అందజేశారు. బుధవారం ఆయా గ్రామాల్లో కలెక్టర్ పర్యటించారు. గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి, ఎంపీఓ ఆనంద్ కుమార్, జీపీ స్పెషల్ ఆఫీసర్ అష్రఫ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ సోమయ్య, పంచాయతీ కార్యదర్శి అనిల్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటం ఉంచాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తప్పనిసరిగా భారతరత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచాలని బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భీంరావ్ వాగ్మారే అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించే పరేడ్ గ్రౌండ్‌తో పాటు ప్రభుత్వ కార్యాలయలలో అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేసే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డీపో కార్యాలయంలో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డీఎస్పీ హబీబ్ ఉల్లా మాట్లాడుతూ సెల్ ఫోన్‌కు వచ్చే నకిలీ లింకులను ఓపెన్ చేయవద్దన్నారు. అనుమానిత వ్యక్తులు ఫోన్ చేస్తే వివరాలు ఇవ్వవద్దని పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం కల్పన, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తాం

- ఏఈ సతీష్ కుమార్

నవతెలంగాణ-తలమడుగు

నిరంతర విద్యుత్ అందించేందుకు కృషి చేస్తానని ఏఈ సతీష్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామీణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్‌ను అందిస్తున్నమన్నారు. అంతేకాకుండ విద్యుత్ వినియోదారులు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఉచితంగా వస్తుందని అధికంగా వాడుకోవాలని ఇంట్లో అనుకొని పరికరాలు వేడెక్కి పాడయ్యే అవకాశం ఉందన్నారు.

దేశ స్వావలంబనను తాకట్టు పెడుతున్న కేంద్రం

- క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం
- కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని కార్పొరేట్ల ప్రయోజనం కోసం దేశ స్వాతంత్ర్యాన్ని స్వావలంబనను తాకట్టు పెడుతున్నదని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బండి దత్తాత్రి అన్నారు. బుధవారం పట్టణంలోని ఎన్టీఆర్ చౌక్‌లో కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిత్యం స్వదేశీ జపం చేస్తూ విదేశీ సంస్థలకు భారతదేశాన్ని తాకట్టు పెడుతున్నదని జాతీయ వనరులను సంపదను లూటి చేస్తుందన్నారు. ఎందరో త్యాగధనులు పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఐక్య పోరాటాలకు కార్మికులు, కర్షకులు సన్నద్ధం కావాలని అన్నారు. కేంద్రంలో మూడవసారి అధికారం చేపట్టిన వెంటనే బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన నయ ఉదారవాద సంస్కరణలను మరింత దూకుడుగా కొనసాగించడానికి 100 రోజుల లక్ష్యాన్ని నిర్దేశించుకున్నదన్నారు. లేబర్ కోడ్లను నోటిఫై చేయడం నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెడుతుందని అన్నారు. మరోవైపు రాష్ట్రంలోని సింగరేణి గనులను ప్రయివేటుపరం చేస్తూ వేలం వేయడానికి సిద్ధమయిందన్నారు. వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేస్తున్నప్పుడు ఇచ్చిన గిట్టుబాటు ధరల చట్టం హామీని మరిచిందన్నారు. స్వాతంత్రోద్యమ అమరుల స్ఫూర్తితో కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం అవ్వాలని దేశ ప్రజారంగ సంస్థలను కార్మిక హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, ఉపాధ్యక్షులు అగ్గిమల స్వామి, నాయకులు పండుగ పోచ్చన్న, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు మునిగెల నర్సింగ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి చిర్రే దేవేందర్, ఏఐకెఎస్ జిల్లా కార్యదర్శి చిలక దేవిదాస్, ఏఐటీయూసీ నాయకులు రాజు, ఆశన్న, ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి వెంకట్ నారాయణ, జిల్లా నాయకులు మడవి గణేష్, టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్ సింగ్, జిల్లా సహాయ కార్యదర్శి ఉద్రే నితిన్, ఏఐపికెఎస్ జిల్లా అధ్యక్షులు కొడప సురేష్, నాయకులు బుచ్చి రామ్ పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రభుత్వం

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



నవతెలంగాణ-దస్తురాబాద్

నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 11 మంది లబ్దిదారులకు రూ.3లక్షల 30వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రోగి ఆపరేషన్‌కు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. సీఎంఆర్ఎఫ్‌తో పేద ప్రజలకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విపరీతంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని, నిత్యం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఇంటితో పాటు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో మొక్కలను నాటాలన్నారు. మొక్కలను పెంచితేనే మానవ మనుగడ సాఫీగా సాగుతుందని తెలిపారు. టైర్లలో కొబ్బరి చిప్పలలో, ట్యాంకులలో నిరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. నీరు నిల్వ ఉంటే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, కలరా లాంటి వ్యాధుల బారిన పడతామని, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీఓ రమేష్, తహసీల్దార్ సర్వరాజ్ నవాజ్, ఏపీఓ రవి ప్రసాద్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దుర్గం మల్లేష్, రమేష్‌రావు, స్వామి, శివయ్య, అంజన్న, కిషన్ పాల్గొన్నారు.

విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకావొద్దు



నవతెలంగాణ-తాంసి

విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమిస్తే విజయం సాధిస్తారని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం క్లినికల్ సైకాలజిస్ట్ శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు మానసిక ఒత్తిడి వల్ల జరిగే అనర్థాలు చదువుపై పడటంవల్ల జరిగే నష్టాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చదువు కేవలం ఉన్నత పదవులు పొందడానికి కాదని మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవడానికి కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. కేవలం పరీక్షలు మాత్రమే విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించవని వారి నడవడిక ఆత్మవిశ్వాసం అనుకున్నది సాధించేలా చేస్తుందని సూచించారు. తాము ఏం చేస్తున్నామనే విషయంపై ఖచ్చితమైన అభిప్రాయాన్ని కలిగి ఉండాలని కోరారు. స్వామి వివేకానంద చెప్పినట్టుగా మన ఆత్మవిశ్వాసమే మన బలం మన భయమే మన బలహీనత అని తెలిపారు. విద్యార్థి దశ నుంచి వేసే ప్రతి అడుగు తాము ఏ వైపు వెళ్లాలనేది నిర్ణయిస్తుందని తెలిపారు. పొగాకు ధూమపానం మద్యపానం డ్రగ్స్ వ్యక్తుల్ని బలహీనులుగా మారుస్తాయని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఉన్నత స్థానంలో ఉన్న వారిని కూడా దురలవాట్లు దిగజారుస్తాయని తెలిపారు. అసాంఘిక శక్తుల నుంచి దేశాన్ని సమాజాన్ని కాపాడాలంటే విద్యార్థి దశ నుంచి మంచి నడవడిక అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్ పొగాకు నియంత్రణ విభాగం సోషల్ వర్కర్ చిరంజీవి, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

తలమడుగు : పొగాకు, గుట్కాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని క్లినికల్ సైకాలజిస్ట్ శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని విద్యార్థులను కోరారు. పరీక్షలు అంటే భయం వదిలేసి ప్రణాళిక ప్రకారం పాఠ్యాంశాలను చదువుకోవాలని తెలిపారు. పొగాకు ఉత్పత్తులు మద్యపానం, మత్తు పదార్థాలు వంటి చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాధవరావు కళాశాల లెక్చరర్స్ రమేష్, సూర్యకాంత్, లింగన్న, కృష్ణ విద్యార్థులు సిబ్బంది ఉన్నారు.

అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేయాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. బుధవారం సాయంత్రం ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది విధులను పరిశీలించారు. మొదటగా స్టేషన్ పరిసరాలను పూర్తిగా పరిశీలించి, సిబ్బంది పరిశుభ్రతపై మరింత శ్రద్ధను వహించాలని సూచించారు. తదుపరి సర్కిల్ కార్యాలయాన్ని, రిసెప్షన్ సెంటర్ ను, స్టేషన్‌లో ఉన్న పెండింగ్ కేసుల వివరాలను, సిబ్బంది విధుల వివరాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులను నిర్వర్తించాలని సూచించారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ పై ప్రత్యేక దృష్టిసారిస్తూ బాధితుల నష్ట పరిహారాన్ని త్వరగా వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వచ్చే లాండసాంగ్వి గ్రామంలోని బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ కె.ఫణిందర్, ఎస్సై ముజాహిద్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి



నవతెలంగాణ-ఉట్నూర్

విద్యార్థుల ఉన్నత విద్యాభివృద్ధికి కృషి చేస్తానని ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.ప్రతాప్ సింగ్ అన్నారు. బుధవారం స్థానిక కేబీ ప్రాంగణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా టి.ప్రతాప్ సింగ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉట్నూర్ కేంద్రంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థులను మంచి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో అధ్యాపకుల సహాయంతో ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నర్సింగ్ రావ్, స్వామి, సాయి ప్రసాద్, రాణి, రవీందర్, రాజశేఖర్, కిషన్, శ్రీనివాస్, పీడీ అనిత, గెస్ట్ అధ్యాపకులు, కళాశాల సిబ్బంది ఉన్నారు.

డేటా ప్రాసేసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించి వేతనాలు ఇవ్వాలి

నవతెలంగాణ-బోథ్

ఆరోగ్య మిత్రలకు డేటా ప్రోసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించి వేతనాలు ఇవ్వాలని బుధవారం ఆరోగ్య శ్రీ యూనియన్ సభ్యులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను నేరడిగొండలోని తన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 6న రాష్ట్ర కమిటీ సభ్యులు రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్టు కార్యాలయంలో సమ్మె నోటీస్ అందజేశారు. తమ వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యమిత్రలు గంగామణి, ధరంసింగ్, గోదావరి, ఉల్లాస్, రజనీష్, దత్తు పాల్గొన్నారు.

జన్మదినం సందర్భంగా మొక్కలు నాటాలి

నవతెలంగాణ-బోథ్

విద్యార్థులు తమ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటాలని యూటర్న్ పాఠశాల కరస్పాండెంట్ ఉస్కెల కార్తీక్ అన్నారు. బుధవారం మండలంలోని దన్నూరు(బి) గ్రామానికి చెందిన ఆశిక్ అలీ జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో మొక్కలు నాటారు. నాటిన మొక్కలను వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. మార్గదర్శకంలో విద్యార్థి చేత మొక్కలను నాటించాలాన్నారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణం సమతుల్యం అవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలని, చెట్లు భూమి తల్లికి ఒక ఊపిరి అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అల్లం సాయి కృష్ణ, ఉపాధ్యాయులు గురుమూర్తి, రవితేజ, ప్రకృతి ప్రేమికుడు షేక్ అలీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క స్వైర విహారం

- నలుగురికి కాటు

నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రంలో పిచ్చి కుక్క స్వైర విహారం చేసింది. నలుగురికీ పిచ్చి కుక్క కాటు వేయడంతో గాయాల పాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం మండల కేంద్రంలో వీధుల గుండా విచ్చల విడిగా తిరుగుతూ, విధుల్లో తమ పనులు చేసుకుంటూ ఉన్న ఇద్దరు మహిళలను, ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులను కుక్క కాటు వేసిందని తెలిపారు. గ్రామంలో గల్లి గల్లికి తిరిగి పలువురిపై పిచ్చి కుక్క దాడికి దిగడంతో స్థానికులు భయ బ్రాంతులకు గురయ్యారు. మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేకపోవడంతో కొందరు ప్రయివేట్, పిట్ట బొంగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రేబిస్ టీకాలు వేసుకున్నారు. కుక్కల భారీ నుంచి కాపాడాలని స్థానికులు కోరారు.

కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఐఈఓ

నవతెలంగాణ-లోకేశ్వరం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను నిర్మల్ డీఐఈఓ పరుశురాం బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలను, లైబ్రరీలు, ప్రయోగశాలను, తరగతి గదులను పరిశీలించారు. అలాగే కళాశాల కార్యాలయ సిబ్బంది పని తీరుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ గౌతం, కళాశాల అధ్యాపకులు చిన్నయ్య, మహేందర్, సాయినాథ్, వినోద్, వెంకటేశ్వర్లు, చిన్నయ్య, శ్రీధర్, విఠల్, సాయినాథ్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి బోరుకు మరమ్మతులు

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

పట్టణంలోని నాలుగో వార్డు భీమన్న గుడి ప్రాంతంలోని తాగు నీటి బోరుకు కౌన్సిలర్ స్రవంతి సంతోష్ మరమ్మతులు చేయించారు. బోరు మోటార్‌కు కరెంట్ సరాఫరా చేసే స్టార్టర్ కాలి పోవడంతో గత కొన్ని రోజులుగా కాలనీవాసులు తాగునీటి కోసం ఇబ్బందులు పడ్డారు. వార్డు ప్రజల విన్నపం మేరకు బుధవారం వార్డు కౌన్సిలర్ దాని స్థానంలో కొత్త స్టార్టర్‌ను ఏర్పాటు చేయించి, నీటి సమస్యను పరిష్కరించారు. వార్డు ప్రజలు తాగు నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలను కోరారు.

సమస్యలు పరిష్కరించాలని పీఓకు వినతి

నవతెలంగాణ-సిరికొండ

తమ గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని మండలంలోని రిమ్మ గ్రామస్తులు మంగళవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో పీఓ ఖుష్బు గుప్తాను కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామంలో ఉన్న గుంతలను పూడ్చడానికి మొరాన్ని తీసుకురావడానికి వెళ్తే అటవీశాఖ అధికారులు అడ్డుకుంటున్నారని తెలిపారు. రెవెన్యూ భూమిలో మామిడి మొక్కలు నాటితే ఆపేశారని అన్నారు. గత సంవత్సరం అటవీ పట్టాలకు రుణాలు మంజూరు చేశారని తెలిపారు. ఈ సంవత్సరం బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. సమస్యలను విన్న పీఓ పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హీరాలాల్, గుణవంత్, నాగోరావ్, ప్రభు, ఇమామ్, మాధవ్‌రావ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల, అక్రమ రవాణా దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జిల్లా సంక్షేమ అధికారి ద్వారా వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా, విద్యార్థులకు అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు చెడువ్యాసనాలకు బానిస కాకుండా క్రమశిక్షణతో చదుకోవలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అతిక్ బేగం, డీడబ్ల్యుఓ సఖిత, వయోవృద్ధుల సంక్షేమ సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ దేవిదాస్ దేశ్‌పాండే, రిటైర్డ్ ప్రొఫెసర్ విజయబాబు, సభ్యులు శ్రీరామ్ కులకర్ణి, పల్లా సత్యనారాయణ, కిషోర్, హనుమంత్‌రెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పెంబి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రాజన్నకు సన్మానం

నవతెలంగాణ-పెంబి

నిర్మల్ సబ్ డివిజన్‌లో అత్యధిక రూలర్ పోస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్‌లు చేయించిన పెంబి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ నరపాక రాజన్నను శాలువా కప్పి సన్మానించారు. మంగళవారం నిర్మల్ పీఆర్టీయూ భవన్‌లో ఏర్పాటు చేసిన సబ్ డివిజన్ సమావేశంలో నిర్మల్ సబ్ డివిజన్‌లో ఉత్తమ ఉద్యోగులను శాలువా కప్పి జ్ఞాపికలను అందజేశారు. దీనికి ఆదిలాబాద్ పోస్టల్ సూపరింటెండెంట్ సిద్ధార్థ, నిర్మల్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ సందీప్, ఐపీపీబీ మేనేజర్ కళ్యాణ్‌ల చేతుల మీదుగా అత్యధికంగా లైఫ్ ఇన్సూరెన్స్‌లను కట్టించిన పెంబి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రాజన్నను శాలువాతో సన్మానం చేసి మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఓ మునీర్, బీపీఎం ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కుమురంభీం ఆసిఫాబాద్
గురువారం | 15 ఆగస్టు, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యేకు జాతీయ జెండా అందజేత

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ప్రతి ఇంటికి జాతీయ జెండా చేర్చే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మికి ఆమె నివాసంలో కాగజ్‌నగర్ సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్‌పెక్టర్ సతీష్ సిబ్బందితో కలిసి జాతీయ జెండాను అందించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర మంత్రి గజెంద్ర సింగ్ షేకావత్ సందేశాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటికి త్రివర్ణ పథకాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కోవాలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివర్ణ పతాకాన్ని ప్రతి ఇంటిపై ఎగరవేయాలని సూచించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన నాయకులను వీరులని స్మరించుకొని వారికి ఘన నివాళులర్పించాలన్నారు. కార్యక్రమంలో తపాలా సిబ్బంది గంగాధర్, బాలాజీ, సుధాకర్, మనోజ్, రాకేష్, అభిషేక్ పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను అరికట్టాలి

- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్

నవతెలంగాణ-వాంకిడి

మత్తు పదర్థాలను అరికట్టాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ అన్నారు. మండలకేంద్రంలోని లోకేశ్వర్ మాతా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మంచి మార్గంలో నడవాలని, సమాజాన్ని కాపాడాలని అన్నారు. ఎటువంటి సమాచారం తెలిసిన సంబంధిత అధికారులకు తెలియజేయాలని, యువత శరీరకంగా, మానసికంగా దఢంగా ఉండకుండా అనారోగ్యానికి గురవుతారన్నారు. యువత జీవితంలో సాదించాల్సిన లక్ష్యాలను ఎలాంటి అడ్డంకులు వచ్చిన తగ్గకుండా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శులు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శులు వడ్లూరి శ్రీకాంత్, దుర్గం నిఖిల్, నాయికిని సాయినాథ్, అజయ్, రవళి, పల్లవి పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి నిరంతర కృషి

- మాజీ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఏదైనా ఒక పార్టీ అభివృద్ధి చెందాలన్నా..అధికారంలోకి రావాలన్న నాయకుల ప్రాధాన్యత ఎంతో ఉంటుందన్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. ప్రజలను ప్రభావితం చేసే నాయకులు పార్టీలో ఉన్నప్పుడు గెలుపు సునాయాసంగా వస్తుంది. దీనిని నమ్మిన బీజేపీ ఎంపీ అభ్యర్థి అప్పుడు బరిలో ఉన్న నగేష్ బీఆర్ఎస్ నేతలు అరిగెల సోదరులను పార్టీలో చేర్చుకున్నారు. దీనితో ఎంపీ ఎన్నికల్లో నియోజకవర్గంలో బీజేపీకి గతంతో పోలిస్తే ఓట్లు పెరిగాయి. ఇదే కాకుండా రానున్న రోజుల్లో పార్టీ అభివృద్ధికి నియోజకవర్గంలో విస్తృతంగా కృషి చేస్తామని చెబుతున్న మాజీ ఎంపీపీ బీజేపీ నాయకుడు అరిగెల మల్లికార్జున్ నవ తెలంగాణతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి మెజారిటీ తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లు సహకరిస్తే మరోసారి బరిలో ఉంటానని నిత్యం ప్రజల కోసమే పని చేయడం తన నైజమన్నారు. రాజకీయాలలో నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేయడంతో పాటు అభివృద్ధి చేయడమే తమ కర్తవ్యమన్నారు. మండలంలో గుండి బ్రిడ్జి నిర్మించడంలో గత ప్రభుత్వం విఫలమైందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో కొనసాగుతుందన్నారు. వట్టివాగు ప్రాజెక్టు సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల ఏర్పాటుతో రానున్న రోజుల్లో పంట పొలాలకు నీరు అందించే పరిస్థితి కనిపించడం లేదన్నారు. దీనిని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. అలాగే అడ ప్రాజెక్టు అసంపూర్తి కాలువలను పూర్తి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సూచించారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

దేశ సమైక్యత కోసం పాటుపడాలి




నవతెలంగాణ-రెబ్బెన

దేశ సమైక్యతకు పాటుపడాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ అన్నారు. బుధవారం గోలేటిలో బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణీతో పాటు హర్‌ఘర్ తిరంగాలో భాగంగా ర్యాలీ నిర్వహిచారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ హర్ ఘర్ తిరంగా 15 ఆగస్టున ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగర వెయ్యాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి జగన్నాథ ఓధెలు, పోలింగ్ బూత్ అధ్యక్షులు దుర్గం వసంతరావు, ఆటో యూనియన్ అధ్యక్షులు బోగారపు ప్రతాప్, లావుడియా సుబ్బారావు, గుల్బం శ్రీనివాస్, ఎర్రం మల్లేష్, బూడిద గోపాలకృష్ణ, నామాల సుధాకర్, అశోక్ రావు, కోట ప్రభాకర్, నాగభూషణం, మలిశెట్టి పోశయ్య, బూసి పోశం పాల్గొన్నారు.

పత్రికలు ప్రజల పక్షాన ఉండాలి

- ఎస్ఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్

నవతెలంగాణ-సిర్పూర్(టీ)



పత్రికలు ప్రజల భావాన్ని ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ధీటుగా ప్రశ్నించే విధంగా ఉన్నప్పుడే ఫోర్త్ ఎస్టేట్‌కు విలువ ఉంటుందని ఎస్ఆర్ ప్రిన్సిపాల్ సంతోష్ అన్నారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు. నేడు కొన్ని పత్రికలు అలాంటి పాత్ర పోషిస్తుయని దానిలో ప్రత్యేకంగా నవతెలంగాణ పత్రికలో ప్రచురమయ్యే శీర్షికల ద్వారా నిరూపింపబడుతున్నాయని తెలిపారు. 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నవతెలంగాణ పత్రికకు, సిబ్బందికి పాత్రికేయ మిత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో పత్రిక మరిన్ని శీర్షికలతో వెలువడాలని కోరుతున్న.

బెల్లంపల్లి ఏరియాలో ఉత్తమ ఉద్యోగులు వీరే

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలో ఉత్పత్తి సాధన, విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసినట్లు బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ సింగరేణియన్ ఎంజారపు విజయ్ కుమార్(ఈపీ ఆపరేటర్, ఖైర్‌గూడ), సాలిగామ్ రవి(ఈపీ ఆపరేటర్(ఖైర్‌గూడ), ఆకుల గంగయ్య(ఈపీ ఫిట్టర్, ఖైర్‌గూడ), గోలి ప్రసాద్(సీనియర్ అసిస్టెంట్, గోలేటి సీహెచ్‌పీ, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి డి లోకేష్(పదవ తరగతి సింగరేణి హై స్కూల్, గోలేటి) ఉన్నారు. బెస్ట్ సింగరేణియన్‌ను కొత్తగూడెంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సన్మానించనుండగా బెల్లంపల్లి ఏరియా స్థాయిలో ఉత్తమ ఉద్యోగులు, విద్యార్థిని గోలేటి జీఎం కార్యాలయంలో జరిగే వేడుకల్లో సన్మానించి, జ్ఞాపికలను అందజేస్తామన్నారు.

టోంకిని ఆలయంలో ఎంపీ పూజలు

నవతెలంగాణ-సిర్పూర్(టీ)



మండలంలోని టోంకిని గ్రామంలో వెలసిన ప్రసిద్ధ సిద్ధి హనుమాన్ ఆలయంలో ఎంపీ గోడం నగేష్ ముడుపులు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎంపీని సన్మానించారు. ఆలయం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు, మాజీ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు, బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ, సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, నీరటి సత్తన్న, జాబరి మారుతి, లావణ్య, గురుదాస్, అశోక్ ఆర్య గురుజీ, మేడి కార్తీక్, సాయిరే శ్రీనివాస్, సాయి కిరణ్, భనార్కర్ సాయి పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పూర్తి

- పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలు
- జెండా ఆవిష్కరించనున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నేడు నిర్వహించనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. గ్రౌండ్‌లో మొరం పోసి రోలర్‌తో తొక్కించి ఎక్కడికక్కడ సిద్ధం చేశారు. వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ దీపక్ తివారి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేడుకలకు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ హాజరు కానున్నట్లు తెలిపారు. వేడుకలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలకు అతిథులకు, ముఖ్య అతిథులకు ప్రత్యేక ఏర్పాటు చేశామన్నారు. వేడుకల్లో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన తర్వాత 10 గంటలకు వేడుకలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనంతో పాటు ఇతర అంశాలకు సంబంధించిన వివిధ విషయాలపై సిబ్బందికి సూచనలు చేయడంతో పాటు సిబ్బందితో రిహార్సల్ నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య, ఎస్బీ సీఐ రాణాప్రతాప్, ఇన్స్‌పెక్టర్ సతీష్ పరేడ్ సిబ్బంది పాల్గొన్నారు.

వాంకిడి : మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని తహసీల్దార్ రియాజ్ అలీ తెలిపారు. మండలకేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలతో పాటు వివిధ సంస్థల్లో కూడా జాతీయ జెండాను ఆవిష్కరించాలన్నారు. ఉదయం తొమ్మిది గంటలకు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు, వివిధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



ఆసిఫాబాద్ : పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

రుణమాఫీ పేరుతో రైతుబంధు ఎగ్గొడుతున్నారు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్‌పీ
- అర్హులకు రుణమాఫీ అందడం లేదు
- రైతుల విశ్వసనీయతను కోల్పోయిన సహకార సంఘాలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-బెజ్జూర్

రైతు రుణమాఫీ పేరుతో రైతుబంధును ప్రభుత్వం ఎగ్గొట్టే కుట్రకు పాల్పడుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ నెలలోనే రైతు రుణమాఫీ రైతుల ఖాతాలు వేయాల్సి ఉండగా ఇప్పటికీ దాని ఊసే లేదన్నారు. రుణమాఫీ సైతం సక్రమంగా జరగడం లేదని, అర్హులైన రైతులకు రుణమాఫీ అందడం లేదన్నారు. రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోవడంతో చాలామంది రైతులకు రుణమాఫీ అందని ద్రాక్ష లాగే మిగిలిందన్నారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ చేసి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ జిల్లాలో నెల రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వెంటనే యుద్ధ ప్రాతిపదికన పంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. సహకార సంఘాలు రైతుల విశ్వసనీయతను కోల్పోయాయని చాలా సంఘాలు అవినీతికి పాల్పడ్డాయని ఆరోపించారు. సహకార సంఘం అవినీతిలో కూరుకుపోయిందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం చేసిన రుణమాఫీని సైతం రైతులకు ఇవ్వకుండా సహకార సంఘ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని స్వతంత్రం వచ్చి ఏండ్లు గడుస్తున్న గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు రేఖ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బెజ్జూర్ ప్రాథమిక వైద్యశాలలో డాక్టర్ లేక రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు కాగజ్నగర్ లోని మైనార్టీ పాఠశాలను డంపింగ్ యార్డ్ పక్కలో ఏర్పాటు చేశారని దీంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోనాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పరిపాలించే విశ్వసనీయతను ప్రభుత్వం కోల్పోయిందని దీనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు నియోజకవర్గాన్ని పట్టించుకోవడంలేదని, ప్రజలు ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో కానరావడం లేదన్నారు. పెద్దాపూర్‌లో పాముకాటుతో ఇద్దరు విద్యార్థులు మరణించారని, దీన్ని చూస్తే గురుకుల పాఠశాలల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొండా రాంప్రసాద్, జ్యోతి, ఇస్తారి, మోహన్, ఖాజా సెమియోద్దీన్, ఆవుల రాజకుమార్, సలీం ఉన్నారు. అనంతరం బెజ్జూర్ ప్రాథమిక వైద్యశాలను సందర్శించి అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ వైఫల్యాలే తమకు ఆయుధాలు

- ఎమ్మెల్యే కోవ లక్ష్మి
- నియోజకవర్గానికి నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



రాజకీయ నాయకులు నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు వినడంతో పాటు పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంటుంది. అటువంటి నాయకులకు ప్రజల్లో ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. దీన్ని రుజువు చేస్తూ జిల్లా కేంద్రంలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవడంతో పాటు సర్పంచ్, ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ తిరిగి మళ్లీ ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని అధికార పక్షం వైఫల్యాలే తనకు ఆయుధంగా వాడుకుంటానని చెబుతూ నవ తెలంగాణ 9వ వార్షికోత్సవ సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. కౌలు రైతులకు భరోసా కల్పిస్తామని చెప్పడంతో పాటు రైతులకు రైతు భరోసా పెంచుతామని రుణమాఫీ చేస్తామని హామీలు ఇచ్చారన్నారు. దానితో రైతులు మూకుమ్మడిగా కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. అయితే ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు అవుతున్నప్పటికీ రైతు భరోసా అందించలేదన్నారు. కౌలు రైతులకు సంబంధించి కనీస ప్రకటన చేయకపోవడం రైతుల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధిని తెలుపుతుందన్నారు. జిల్లాలో అనేక గూడాలకు నేటికీ మౌలిక వసతులు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పది సంవత్సరాల ప్రభుత్వంలో అనేక రహదారులు చేశామని వివరించారు. ఎనిమిది నెలల్లో జిల్లాలో ప్రజల పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో సీజనల్ వ్యాధులతో ఒక్క మరణం కూడా సంభవించలేదని, అయితే 15 రోజుల్లో జిల్లాలో జరిగిన మరణాలు ప్రజా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. తాజాగా మండలంలో గర్భిణీ పడ్డ కష్టాలు ప్రతి ఒక్కరికి తెలిసినవేనన్నారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమైన సమస్యలు గుండి బ్రిడ్జ్, లక్మాపూర్ బ్రిడ్జి, అనార్‌పెల్లి, లాంటివి పూర్తి చేయాలన్నారు. గుండి బ్రిడ్జికి తాము నిధులు మంజూరు చేశామని అయితే తిరిగి దానిని పునరుద్ధరించి ప్రస్తుత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో వెంటనే పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో వైద్య సేవలు అధ్వాన్నంగా తయారయ్యాయని, వాటిని సరిచేసి గిరిజనుల ప్రాణాలు కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. తమ ప్రభుత్వం గతంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసిందని అయితే కనీసం దానిలో ప్రొఫెసర్ల నియామకం కూడా చేయక విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటుందన్నారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన నియోజకవర్గంగా ఉన్న ఆసిఫాబాద్‌కు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్షాల గొంతు ఎలా నొక్కాలని ప్రయత్నం చేశారో, నియోజకవర్గంలో కూడా అదే పరిస్థితి ఉందన్నారు. ప్రజలతో ఎన్నుకున్న నాయకులకు ప్రోటోకాల్ వర్తింప చేయకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అధికార పార్టీ గ్రామస్థాయిలో ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడమే తమకు ఆయుధంగా మారుతుందని తెలిపారు. ఎనిమిది నెలల పాలన ప్రజా వ్యతిరేక పాలనగా ఉందని, స్థానిక సంస్థల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. కేంద్రం ప్రభుత్వం నుండి స్థానిక సంస్థలకు వస్తున్న నిధులు కూడా మంజూరు చేయడం లేదన్నారు. దీంతో గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ కొనే పరిస్థితి కూడా లేదని, పారిశుద్ధం కొరవడిందన్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్న ప్రజలను దృష్టిలో పెట్టుకొని పని చేయాలి కానీ నాయకులను దృష్టిలో పెట్టుకొని పని చేయకూడదని అధికార పార్టీకి చురకలు అంటించారు. విద్య వైద్య సౌకర్యాలు కల్పించడంలో ఎటువంటి పొరపొచ్చాలు చూపకూడదని సూచించారు. నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉంటానని అన్నారు. జిల్లా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూనే, నవతెలంగాణ పత్రికకు 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఎల్ఓసీ కోసం ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని బంబారా గ్రామానికి చెందిన చిట్టవేని బుచ్చక్క మెరుగైన వైద్యసేవల కోసం ఎమ్మెల్యే కోవలక్ష్మిని వినతిపత్రం అందించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసీ రూ.రెండు లక్షలు మంజూరు చేయాలని కోరారు. ఇటీవల మాజీ సర్పంచ్ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్పందించి వెంటనే బాధిత కుటుంబానికి సీఎం సహాయ నిధి రూ.రెండు లక్షల ఎల్ఓసి మంజూరు చేసి అందించడం జరుగుతుందన్నారు. ఇందులోఓ బీఆర్ఎస్ నాయకులు శైలేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపు సీఈఆర్ క్లబ్‌లో ఆయుర్వేద వైద్య శిబిరం

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా సింగరేణి సేవా సమితి ద్వారా మాతా రీసెర్చ్ సెంటర్ హైదరాబాద్ డాక్టర్ విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో గోలేటి టౌన్ షిప్‌లోని సీఈఆర్ క్లబ్‌లో శుక్రవారం ఆయుర్వేద వైద్య శిభిరం నిర్వహించనున్నట్లు జీఎం శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీర్ఘకాలిక వ్యాదులు కీళ్ళ, మోకాళ్ళ నొప్పులు, బీపీ, షుగర్, పక్షవాతం, అజీర్ణం, మలబద్దకం, అస్తమా, స్త్రీల వ్యాధులు వాటికి మందులు అందజేస్తారన్నారు. ఉద్యోగులు, గ్రామస్తులు వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రేపటి బంద్ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఆసిఫాబాద్ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న విజయవంతం చేయాలని జాగో హిందు కమిటీ అధ్యక్షుడు ఆకుల సంతోష్ కోరారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక సాయిబాబా ఆలయం నుండి ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలు, హోటల్స్ షాపింగ్ మాల్స్ బందులో పాల్గొనాలని కోరారు. ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు సతీష్ బాబు, జాగో హిందూ కమిటీ కార్యదర్శి రాజు, సలహాదారు వెంకటేశ్వర్లు, మల్లేష్, కార్యనిర్వాక కమిటీ సభ్యులుగా కృపాల్, సునీల్, అరుణ్, కొటేష్, మధుకర్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండల పంచాయతీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు కార్యదర్శుల మండలాధ్యక్షుడు చౌదరి రాకేష్ తెలిపారు. గౌరవధ్యక్షులుగా నరేష్, ఉపాధ్యక్షులుగా రాకేష్, అర్చన, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, కోశాధికారిగా శ్రీకాంత్, సలహాదారులుగా కిష్టయ్య, మధూకర్, మీడియా కన్వీనర్‌గా శ్రీధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆయన పేర్కొన్నారు.

జిల్లా ఆస్పత్రిలో నిర్వహణ అధ్వాన్నం

- ఎమ్మెల్యే కోవ లక్ష్మి
- రాత్రిపూట ఆస్పత్రి సందర్శన

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లా కేంద్రంలోని జిల్లా ఆస్పత్రిలో నిర్వహణ అధ్వానంగా ఉందని రోగులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించే పరిస్థితులు లేవని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని మంగళవారం రాత్రి ఆకస్మికంగా పరిశీలించి, రోగుల దగ్గరికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోగులకు కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. జిల్లా ఆస్పత్రి అందమైన భవనంగా మాత్రమే కనిపిస్తుందని వైద్యులు ఉండడం లేదన్నారు. రాత్రిపూట గర్భిణీ కరెంటు లేక చీకట్లో ఇబ్బందులు పడడం బాధ కలిగించిందన్నారు. పేద ప్రజలు వైద్యం కోసం ప్రభుత్వాస్పత్రికి వస్తే వారికి నాణ్యమైన వైద్యం అందించాల్సి ఉన్నప్పటికీ అదేది జిల్లా ఆస్పత్రిలో కనిపించడం లేదన్నారు. పేషెంట్లకు సరిపడా బెడ్లు కూడా లేకపోవడం ఏమిటన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ఖైర్‌గూడ ఓసీ పీఓకు సన్మానం

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలోని ఖైర్‌గూడ ఓపెన్ కాస్టుకు ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నరేందర్‌ని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, ఉపాధ్యక్షులు బయ్య మొగిలి, ఫిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఖైర్‌గూడ శ్రీదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో పూజలు జరిపించారు. అనంతరం తన బాధ్యతలు చేపట్టగా శాలువాతో సత్కరించారు. కార్యక్రమానికి గని మేనేజర్ ప్రవీణ్ పాంటింగ్, పర్సనల్ ఆఫీసర్ వేణు, గోలేటి బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు బి.జగ్గయ్య, శేషశైనారావు, జూపాక రాజేష్, కే.కిరణ్ బాబు, మీస చంద్రశేఖర్, దేవరకొండ దివాకర్, షిఫ్ట్ ఇన్‌చార్జిలు రాయిని రాజయ్య, తుంగల వెంకటేష్, ఫిట్ సేఫ్టీ కమిటీ సభ్యులు, హెడ్ ఓవర్ మెన్ నరేష్, ఆశిష్, సత్యనారాయణ, ఎస్ నరేష్, కోటి, దిలీప్, రారాజు, అన్నం రాజ్ కుమార్, గణేష్, సింహాద్రి, మాతంగి రాజు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులను రెన్యువల్ చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులను వెంటనే రెన్యువల్ చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నూతనంగా డీఐఈఓగా బాధ్యతలు స్వీకరించిన కళ్యాణిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012 నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్నామన్నారు. ప్రస్తుతం రెగ్యులర్ నోటిఫికేషన్ వచ్చి ఎంపిక ప్రక్రియ చివరి దశకు రావడంతో తమ ఉనికి ప్రమాదకరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సర్వీస్ రెన్యువల్ చేసి, మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 12 నెలల వేతనం రూ.42 వేలతో చెల్లించాలని కోరారు. ప్రస్తుతం బదిలీలో భాగంగా తమ స్థానాన్ని కోల్పోయిన అధ్యాపకులకు ఇతర చోట సర్దుబాటు చేయాలన్నారు. ప్రభుత్వం సూపర్ న్యూమరి పోస్టులు సృష్టించి తమ సర్వీస్‌లను ప్రభుత్వ కళాశాలల్లో కొనసాగించేలా చూడాలని కోరారు. సమస్యను కూలంకషంగా విన్న డీఐఈఓ అతిథి ఆధ్యాపకుల విన్నపాన్ని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణమూర్తి, మారుతి, సత్యం, సరళ, యాదగిరితో పాటు వివిధ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంటింటికి మరుగుదొడ్లు నిర్మించాలి

- డీఆర్‌డీఓ దత్తారాం



నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీని బుధవారం డీఆర్‌డీఓ దత్తారాం సందర్శించి గ్రామ పంచాయతీలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. గ్రామ పంచాయతీకి వచ్చే ప్రజల కోసం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. గతంలో మరుగుదొడ్లు మంజూరైన వాటి కోసం పంచాయతీ కార్యదర్శి వద్ద మరుగుదొడ్ల మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఐహెచ్‌హెచ్ఎల్ మంజూరు చేస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇంకుడు గుంతలు నిర్మించి వర్షపు నీటిని నిల్వ చేయడానికి నిర్మించిన ఇంకుడు గుంతలోకి వర్షపు నీరు వెళ్లేల ఉండాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం, తేనె శుద్ధి కేంద్రం సందర్శించి తేనె శుద్ధి కేంద్రం ద్వారా మహిళా సంఘాలకు లాభాలు వచ్చే విధంగా చూడాలన్నారు. ఇక్కడ తయారయ్యే తేనెను విక్రయించేందుకు అన్ని పట్టణాలలో కూడా తెలియజేయాలన్నారు. రైతులకు కూడా అవగాహన కల్పించి ఎక్కువ మొత్తంలో తేనెను సేకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శి, ఉపాధిహామీ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

పోడు భూముల సమస్య పరిష్కరిస్తా

నవతెలంగాణ-బెజ్జూర్



మండలంలోని లుంబిని నగర్ పోడు భూముల సమస్యను పరిష్కరిస్తానని సిర్పూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. బుధవారం మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా లుంబిని నగర్ గ్రామస్తులు ఆయనను కలిశారు. పోడు భూముల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం ఈప్పలగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత సత్తయ్య మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్ధల దేవయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీవర్ధన్, కాంగ్రెస్ అధ్యక్షులు భూష శంకర్, యూత్ అధ్యక్షులు హకీం, నాయకుల జావిద్ హుస్సేన్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సుగుణకు వినతి

నవతెలంగాణ-జన్నారం

ప్రజా సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలని కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంటు నాయకురాలు సుగుణను ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పోతు విజయ శంకర్ కోరారు. బుధవారం ఆమె ఉట్నూరు పట్టణంలోని సుగుణక్క క్యాంపు కార్యాలయంలో ఆమెను కలిసి వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు.

పేదలకు అండగా నిలుస్తాం : ఎమ్మెల్యే

ప్రతి పేదవానికి అండగా నిలుస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఊట్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో, మంచిర్యాల జిల్లా ఐద్వా అధ్యక్షురాలు పోతు విజయ రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. పేదవారికి అండగా నిలిచి ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం జన్నారం మండలం నుంచి వెళ్లిన మహిళలకు ఎమ్మెల్యే రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

ఉద్యోగోన్నతి, బదిలీ అధికారులకు సన్మానం



నవతెలంగాణ-నస్పూర్

కైరిగూడ ప్రాజెక్టు ఆఫీసర్‌గా విధులు నిర్వర్తించి పదోన్నతిపై శ్రీరాంపూర్ ఎస్‌ఓ 2 జీఎంగా వచ్చిన సత్యనారాయణను టీబీజీకేస్ ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఉద్యోగుల సంక్షేమం, నూతన బొగ్గు గనుల పర్మిషన్లకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పొగాకు రమేష్, డివిజన్ నాయకులు ఉత్తేజ్‌రెడ్డి, గొర్ల సంతోష్, ఉప్పాల సంపత్, కురుమ వికాస్, సాదుల భాస్కర్, దుర్గం రవి, బత్తుల రాజేశం, మారం శ్రీనివాస్, పాపిరెడ్డి, తౌటి నరేష్, సతీష్, తిరుపతిరెడ్డి, సాల్మన్, చాట్ల రమేష్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

శ్రీరాంపూర్ ఏరియాలో ఎస్టేట్స్ ఆఫీసర్‌గా పనిచేసి మందమర్రి ఏరియాకు బదిలీపై వెళ్తున్న స్వప్నను జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ టూ జీఎం సత్యనారాయణ, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే వెంకటేశ్వర్‌రెడ్డి, ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు, పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, ఎన్విరాన్మెంటల్ ఆఫీసర్ హనుమాస్ గౌడ్, ఎస్టేట్స్ అధికారి మహేష్, ఇన్‌చార్జీలు ఫైనాన్స్ పద్మ ఐఈడి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలి

• ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి



నవతెలంగాణ-కౌటాల

పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలని ఐటీడీఏ డీడీ రమాదేవి అన్నారు. బుధవారం మండలంలోని గిరిజన గ్రామాల్లో పర్యటించారు. వీధుల గుండా తిరుగుతూ పారిశుధ్య పనులను పరిశీలించారు. మొగడ్‌దగడ్, గురుడుపేట్, వీర్దండి గ్రామాల్లో తనిఖీ చేశారు. జ్వరాలతో బాధపడుతున్నా వారి వివరాలు తెలుసుకొని మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మొగడ్‌దగడ్ గ్రామంలో మురుగు కాలువలను పరిశీలించి చెత్త మురుగు నీరుతో నిండి ఉండడంతో కాలువలను శుభ్రం చేయించాలని కార్యదర్శికి సూచించారు. ప్రతి రోజు క్లోరినేషన్ చేయాలన్నారు. ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకునేలా చూడాలని ఆదేశించారు. గురుడుపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి ఉండడంతో కార్యదర్శి రాలేదా అని అడిగి తెలుసుకున్నారు. వర్షం నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఆమె వెంట ఎస్సీఆర్పీ మడావి పోచాని, కార్యదర్శులున్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియా ఎస్‌ఓ టూ జీఎంగా పని చేసి ఖైరగూడ ఓసీ పీఓగా బదిలీపై వెళ్తున్న మచ్చగిరి నరేందర్‌ని బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ ఏరియా అధికారులతో కలిసి ఘనంగా సన్మానించారు. జీఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. కార్యక్రమంలో పీఓ ఎన్.ఉమాకాంత్, డీజీఎంసెక్యూరిటీ ఎస్‌జీఎస్‌వీ వరప్రసాద్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డిప్యూటి ఎస్ఈ(ఎస్ఎంఎంసీ) గుమాస రవి, ఖైరిగూడ మేనేజర్ ప్రవీణ్‌వి ఫాటింగ్, కాలరీ మేనేజర్ మహేష్ పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ-తిర్యాణి

సమగ్ర శిక్షణ ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్షణ జిల్లా జేఏసీ నాయకులు మిట్ట దేవేందర్, ఎం మహేశ్వర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సమగ్ర శిక్షణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ సమగ్ర శిక్షణలో పని చేస్తున్న ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని అప్పటికి వరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. గత సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా చేస్తున్న సమయంలో 2023 సెప్టెంబర్ 13న వరంగల్‌లో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న శిబిరాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ హోదాలో ప్రభుత్వం ఏర్పాటు కాగానే రెగ్యులర్‌చేస్తామన్నారు. ఇచ్చిన హామీని సీఎం ఇప్పటి వరకు నెరవేర్చాలేదన్నారు. అనంతరం సమగ్ర శిక్షణ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎం రాజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా పుష్పలత, ప్రధాన కార్యదర్శులుగా ఏ రాజేష్, స్వప్న, కోశాధికారులుగా దామోదర్, సరస్వతి, గౌరవ అధ్యక్షులుగా ఈ.అరుణ కుమారితో పాటు నలుగురు సలహాదారులను, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

• మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

నవతెలంగాణ-మంచిర్యాల



ప్రభుత్వ ఆస్పత్రిలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కుమార్ దీపక్ వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అన్ని విభాగాలను కలెక్టర్ పరిశీలించి రోగులతో మాట్లాడారు. వైద్యం ఎలా అందుతుందని, భోజన సదుపాయం కల్పిస్తున్నారా లేదా అంటూ రోగులను ప్రశ్నించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ఆస్పత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో హాజరై వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ తో పాటు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

బొల్ల వ్యాపారి దారుణ హత్య



నవతెలంగాణ-లక్షెట్టిపేట

పట్టణంలోని గురుణానక్ ఫంక్షన్ హాల్ సమీపంలో మంగళవారం రాత్రి దారుణ హత్య మండల కేంద్రంలో కలకలం రేపింది. హాజీపూర్ మండలం సబ్బేపల్లి గ్రామానికి చెందిన బోల్ల వ్యాపారి చింతల దేవేందర్(37)ను తలపై రాడ్డుతో తలపై కొట్టి హత్య చేశారు. విషయం తెలుసుకున్న ఏసీపీ ప్రకాష్, సీఐ నరేందర్‌లు సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామ నిర్వహించారు. మృతుడు వ్యాపారం నిమిత్తం రోజు లక్షెట్టిపేట వస్తుంటాడు. తన వ్యాపారం బోల్ల వ్యాపారం ముగించుకుని రాత్రి సబ్బేపల్లికి వెల్తుండగా మర్గమధ్య హత్యకు గురయ్యాడు. గత రెండేండ్ల క్రితం దోనబండకు చెందిన ఓ మహిళతో అక్రమ సంబందం కొనసాగించాడు. ఆమె భర్తకు తెలిసి మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. తమ తమ్ముడి ఆత్మహత్యకు కారకుడైన దేవేందర్‌పై కోట దేవయ్య, కోట సత్తయ్యలు కక్షకట్టి అదును చూసి హత్య చేసి ఉంటారని దేవేందర్ భార్య రాజేశ్వరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేకరు కేసు నమోదు చేసినట్లు సీఐ అల్లం నరేందర్ తెలిపారు.

జన్నారంలో బీసీ జెండా గద్దె ఏర్పాటు

నవతెలంగాణ-జన్నారం

బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్రం తరఫున గ్రామ గ్రామాన బీసీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో బుధవారం బీసీ జెండా గద్దెను ఏర్పాటు చేశారు. ఆ సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలను ఐక్యం చేసేందుకు రాష్ట్రస్థాయిలో గ్రామ గ్రామాన బీసీ జెండా ఆవిష్కరించాలని తమ సంఘం తీర్మాణించిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు సాధించుకోవటానికి హక్కుల సాధించుకోవటానికి బీసీ కులాల వారు ముందుకు రావాలని ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోకన్వీనర్ కడార్ల నర్సయ్య, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ, కోకన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ జోన్ కన్వీనర్ కేఏ నరసింహులు, మాజీ ఎంపీటీసీ కొంతం శంకరయ్య, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు దండెవేణి శ్రీధర్, మహేంద్ర సంఘం నాయకుడు కోడిజుట్ట రాజయ్య, పురగిరి క్షత్రియ(పెరిక) సంఘం యువ నాయకుడు అల్లం నరేష్, వడ్డెర సంఘం



మాజీ మండల అధ్యక్షుడు కుంట మహేష్, గౌడ సంఘం అధ్యక్షుడు మూల భాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ రాగుల శంకర్, మున్నూరు కాపు సంఘం నాయకుడు అప్పాల జలపతి పాల్గొన్నారు.

పకడ్బందీగా అంగన్‌వాడీల నిర్వహణ

• అదనపు కలెక్టర్ దీపక్ తివారి



నవతెలంగాణ-తిర్యాణి

అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం మండలంలోని సుంగపూర్ గ్రామపంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, పిల్లలకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు. శారీరక, మానసిక ఎదుగుదల లోపం ఉన్న పిల్లలను గుర్తించి సమయానుసారంగా పౌష్టిక ఆహారం, అవసరమైన మందులను అందిస్తూ సాధారణ స్థితికి వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్లు, ఆస్పత్రి వార్డులు, పరిసరాలను పరిశీలించి గత 3 నెలలుగా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల నియంత్రణకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు పాటించవలసిన జాగ్రత్తలు ప్రజలకు వివరించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

• ఫార్మాసిస్టుకు షోకాజ్ నోటీసు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణం ఎల్లాగౌడ్‌తోటలోని ప్రభుత్వ ఆస్పత్రిని బుధవారం కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని వార్డులు, ల్యాబ్‌లు, ఫార్మసీ, రిజిష్టర్లను పరిశీలించారు. ఫార్మాసిస్టు వెంకటేశ్వర్లును మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీసీజీ వాక్సిన్లు అందుబాటులో ఉన్నాయా అని ప్రశ్నించగా ఆయన లేవని చెప్పడంతో కలెక్టర్ వెంటనే డీఎంఅండ్‌హెచ్‌ఓ తుకారాంను ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో బీసీజీ వాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని, అక్కడి నుండి తెచ్చుకోవడంలో ఫార్మాసిస్టు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాడని తేలడంతో వెంటనే ఫార్మాసిస్టుకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం యుడీసీని పిలిచి డాక్టర్లు, సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. 30 పడకల ఆస్పత్రి అయినా ఇప్పటికీ పీహెచ్‌సీ సిబ్బందితోనే ఆస్పత్రి కొనసాగుతోందని వారు తెలుపడంతో కలెక్టర్ అసహనానికి గురయ్యారు. నెలలో ఎన్ని డెలివరీలు అవుతున్నాయని అడగగా 15 నుండి 20 మాత్రమే అవుతున్నాయని తెలుపడంతో ఎందుకని ప్రశ్నించారు. ఎక్కువగా సిజేరియన్లు అవుతుండడంతో వారిని ఇక్కడి నుండి మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ





ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని సూచించారు. రోగుల పట్ల స్నేహపూర్వకంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా వీధి కుక్కల బారిన పడే వారికి అత్యవసరంగా చికిత్సలు అందించేందుకు రేబీస్ టీకాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

రైతులు రుణాలను రెన్యువల్ చేయించుకోవాలి

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని పోన్కల్ క్లస్టర్ పరిధిలో పలు గ్రామాలలోని రైతులు బ్యాంకు రుణాలను రెన్యువల్ చేయించుకోవాలని క్లస్టర్ ఏఈఓ త్రిసంధ్య కోరారు. బుధవారం ఆమె బాదంపల్లి గ్రామంలో పర్యటించి రైతులతో మాట్లాడారు. రైతు మాఫీ పూర్తయిన రైతులు బ్యాంకు రుణాలను రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. అలాగే పలువురు రైతుల పొలాలకు వెళ్లి అక్కడ వేసిన పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఎస్‌బీఐ మేనేజర్ నూతన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఆవరణలో చెట్లు నాటిన ఆయన ఫీల్డ్ అసిస్టెంట్ భాషా, జీషన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నిర్వాహకులు మహమ్మద్ అబ్దుల్ ఫజిల్, బ్యాంక్ ఉద్యోగులతో కలిసి బ్యాంకు ఆవరణలో చెట్లు నాటారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ భావి తరాల భవిష్యత్తుకు సహజమైన స్వచ్ఛమైన వాయువును అందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మనం నాటే ప్రతి మొక్క మానవ మనుగడకు ఉపయోగపడతాయని, ప్రాణ వాయువు నిస్తుందని ఆక్సిజన్ కొరతా లేకుండా చూస్తుందని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ తన వంతు బాధ్యతగా మొక్కలు నాటి పెంచి పోషించాలన్నారు.

జన్నారంలో బంద్ ప్రశాంతం



నవతెలంగాణ-జన్నారం

జన్నారంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. బంగ్లాదేశ్‌లోని హిందువులను రక్షించాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో జన్నారం బందుకు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా జన్నారం పట్టణంతో పాటుపలు గ్రామాలలో బంద్ కొనసాగుతోంది. ఈ సందర్భంగా దుకాణాలను మూసివేశారు. అలాగే హిందూ సంఘాల నాయకులు తిరుగుతూ బందును పర్యవేక్షించారు. జన్నారంలో బంద్ ప్రశాంతంగా ముగిసింది. నాయకులు మధుసూదనరావు, నాగేశ్వర్, గంగాధర్, గోలి చందు, అప్పల జలపతిగోపి సత్యనారాయణ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించాలి



నవతెలంగాణ-లక్షెట్టిపేట

గురువారం జరగబోయే స్వాతంత్ర్య వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దమ్మ నారాయణ, మండల మాజీ అధ్యక్షుడు దొంత నర్సయ్య, మండల ఉపాధ్యక్షుడు భైరం లింగన్న, సలహాదారులు గరిసే రవీందర్, ఉపాధ్యక్షుడు చుంచు రమేష్, అడ్లూరి దేవేందర్, కల్లేపల్లి విక్రమ్, గుత్తికొండ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, ప్రచార కార్యదర్శి మామిడి సందీప్, చాతరాజు రాజేష్, అడ్లూరి శివకుమార్, పెండెం సత్తయ్య, వేల్పుల ప్రేమ్ సాగర్, దుర్గాంజనేయులు, మినుముల వేణు, పెండెం చక్రపాణి, పెద్దిరెడ్డి యాకోబు పాల్గొన్నారు.

మైసమ్మ తల్లికి జీర్ణోదరణ పూజ



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-5బి గనిలో మైసమ్మ తల్లి విగ్రహ జీర్ణోదరణ పూజా కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ దంపతులు సంజీవరెడ్డి, రాధాకుమారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి గనిలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ మైసమ్మ తల్లి కాపాడిందని, అమ్మవారి ఆశీస్సులు మన ఉద్యోగులు అందరిపైన ఉన్నాయని తెలిపారు. 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు శాంతి హోమం నిర్వహించి, 15న అమ్మవారిని గోదావరి నదిలో నిమజ్జనం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, ఎస్‌ఓ టూ జీఎం సత్యనారాయణ, ఉపరితల గనుల ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఏవీ రెడ్డి, టి శ్రీనివాస్, గని ఏజెంట్ శ్రీధర్, ఆర్కే-7 గ్రూప్ ఏజెంట్ రాముడు, గని మేనేజర్ అబ్దుల్ ఖాదీర్, సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, గని రక్షణాధికారి శివయ్య, గని సంక్షేమ అధికారి రణదీప్ గౌడ్, పిట్ కార్యదర్శి నర్సింగరావు పాల్గొన్నారు.

దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలి

- విధులు బహిష్కరించి జూడాల నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పశ్చిమబెంగాల్‌లో వైద్య విద్యార్థినిపై అత్యాచారం, హత్య కేసులో సీబీఐ విచారణతో సరిపెట్టకుండా వెంటనే దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని రిమ్స్ జూనియర్ డాక్టర్ల సంఘం అధ్యక్షుడు సందీప్ చారి డిమాండ్ చేశారు. బుధవారం రెండో రోజు ఆందోళనలో భాగంగా రిమ్స్‌లో విధులు బహిష్కరించి, రెసిడెంట్ డాక్టర్లు డైరెక్టర్ చాంబర్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. బెంగాల్ ప్రభుత్వ వైఫల్యాలు, దుండగుల దుశ్చర్యను ఎండగట్టారు. తమ డిమాండ్లను తెలియజేస్తూ ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జూడాల సంఘం అధ్యక్షుడు సందీప్‌చారి మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నా ప్రభుత్వాలు విచారణలు, కమిటీలతో కాలయాపన చేయడంతో నిందితులు నిర్భయంగా తప్పించుకు తిరుగుతున్నారని ఆరోపించారు. మరో నిర్భయ ఘటనను తలపించేలా ఉన్న ఈ ఘటనలో బాధిత వైద్యురాలిపై సామూహిక అత్యాచారం తరువాత అత్యంత పాశవికంగా హత్యచేశారన్నారు. ఇంత జరిగినా కళాశాల యాజమాన్యం నిందితులను తప్పించేందుకు ప్రయత్నించడం ఘటనా స్థలంలో ఆధారాలు లేకుండా చేయడంపై మండిపడ్డారు. ఘటనకు బాధ్యుడైన ఒకడిని అదుపులోకి తీసుకున్నట్టు చెబుతున్న ప్రభుత్వం, గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన వారందరినీ పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జూడాలు కారుణ్య, అన్వేష్, మౌనిక, సురజ్, రాజు పాల్గొన్నారు.



బంగ్లాదేశ్ ఘటనను ప్రతిపక్షాలు ఖండించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న హింసకాండను ప్రతిపక్షాలు ఎందుకు ఖండించడం లేదని వెంటనే హింసకాండపై తమ వైఖరి వెల్లడించాలని ఆదిలాబాద్ ఎంపీ నగేష్ డిమాండ్ చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని బీజేపీ రాష్ట్ర నాయకుడు సతీష్ బాబు నివాసంలో మాజీ జడ్పీటీసీ నాగేశ్వరరావుతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం దారుణమైన పరిస్థితి నెలకొందని, ఆ రాష్ట్రంలో మైనారిటీలుగా ఉన్న హిందువులపై దాడులు జరగడం దారుణమన్నారు. దేశంలోని అంతర్గత కుర్చీలకు కొట్లాటలో హిందువులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న ప్రతిపక్షాలు కనీసం నోరు మెదపడం లేదని ఆరోపించారు. దేశంలోని ప్రజల్లో జాతీయత భావం పెంపొందించే ఉద్దేశంతో ఈ నెల 11 నుండి ఘర్ ఘర్ తిరంగా హర్ ఘర్ తిరంగా నిర్వహించామన్నారు. విభజన సమయంలో జరిగిన అనేక ఆకృత్యాలను తెలిపే ఉద్దేశంతో ఆగస్టు 14న దేశ విభజన గాయాల స్మారక దినోత్సవంగా నిర్వహించినట్లు తెలిపారు. దేశ సమైక్యత కోసం ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బంగ్లాదేశ్ దాడులను ఖండిస్తూనే అక్కడున్న హిందువులకు బాసటగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రసాద్ గౌడ్, కృపాల్, సంతోష్, రాజు, మధుకర్, కోటేశ్వర్ పాల్గొన్నారు.

కారు బైక్ ఢీ..ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఆసిఫాబాద్ మండలంలోని బూరుగూడ గ్రామ సమీపంలో బుధవారం కారు బైక్ ఢీకొన్న సంఘటనలో ఇద్దరికీ గాయాలయ్యాయి. పట్టణానికి చెందిన శివ వర్మా, రాజులు బైక్‌పై వస్తుండగా కారు వెనుక నుంచి వచ్చి ఢీ కొట్టింది. దీంతో ఇద్దరికీ గాయాలు కాగా ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన వైద్యం కోసం వీరిని మంచిర్యాలకు రిఫర్ చేశారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

విద్యార్థులు మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ కొమురయ్య అన్నారు. బుధవారం మండలంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాలు వాడవద్దని, మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తాయని, భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు. మత్తు పదార్థాలను ప్రోత్సహించే వారికి దూరంగా ఉండాలని, ఎక్కడైన నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్టు తెలిస్తే 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని, ఫోన్‌లకు వచ్చే ఓటీపీలకు ఏటీఎం పిన్ నెంబర్లు ఎవరికి కూడా చెప్పకూడదన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సర్కార్, బ్లెస్సీహవేళి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



డ్రగ్స్ నివారణపై డీవైఎఫ్ఐ ప్రచారం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

మాదకద్రవ్యాలను నియంత్రించాలని యువతను వాటి వైపు దృష్టి సారించకుండా చూడాలని ఉద్దేశంతో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీకానంద్, కార్తీక్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటర్మీడియట్ దశ ఎంతో ప్రభావితమైనదని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అంజయ్య, ఆకాష్, వంశీకృష్ణ, శ్రీశైలం, చిట్టి, సాయి, రోజా, నిర్మల, పద్మావతి పాల్గొన్నారు.

గోలేటి సీహెచ్‌పీ ఎస్ఈని కలిసి టీబీజీకేఎస్ నాయకులు

నవతెలంగాణ-రెబ్బెన



టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గోలేటి సీహెచ్‌పీకి నూతనంగా వచ్చిన ఎస్ఈ కే కోటయ్యను కలిశారు. ఈసందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. గోలేటి సీహెచ్‌పీ సింగరేణిలోని అన్ని సీహెచ్‌పీలకు ధీటుగా పనిచేస్తూ ఎన్నో రికార్డులు నెలకొల్పిందని, ఇక్కడి కార్మికులు కంపెనీ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తారన్నారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ మల్‌రాజు శ్రీనివాసరావు, సీహెచ్‌పీ ఫిట్ కార్యదర్శి మెరుగు రమేష్, సెంట్రల్ కమిటీ నాయకులు మాంతు సమ్మయ్య, ఏరియా కార్యదర్శి అలవేణి సంపత్, ఏరియా కమిటీ నాయకులు శ్రీనివాస్, వీరస్వామి, విద్యాసాగర్, వరలక్ష్మి, కమిటీ సభ్యులు అర్జయ మురళీకృష్ణ సుగ్రీవులు, శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, కవిత పాల్గొన్నారు.

ఏ విచారణకైనా సిద్ధమే



నవతెలంగాణ-సిర్పూర్(టి)

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వాస్తవాలు తెలుసుకోకుండా, కొంతమంది వ్యక్తులు అవగాహన లోపంతో ఇచ్చిన సమాచారంతో తనపై తప్పుడు ఆరోపణ చేశారని మాజీ సర్పంచ్ ఖీజార్ హుస్సేన్ అన్నారు. బుధవారం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ మంగళవారం ఆర్ఎస్‌పీ చేసిన ఆరోపరణలో వాస్తవం లేదని నిజానిజాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. తనపై వచ్చిన ఆరోపణలు నిజం అని నిరూపిస్తే నేను రాజకీయం వదులుకుంటానని ఒకవేళ నిరూపించకపోతే ఆర్ఎస్‌ఫీ రాజకీయ సన్యాసం తీసుకుంటారా అని సవాల్ విసిరారు. రాష్ట్రస్థాయిలో ఉన్న ఏ సంస్థకైనా ఫిర్యాదు చేసుకొని విచారణ చేపట్టాలని తాను సిద్ధమేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తోట మహేష్, విక్రమ్, అఖిల్, మాజీ వార్డు సభ్యులు ఇఫ్ఫత్ హుస్సేన్, సంతోష్, కరేం నాని పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు సూచించారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పోస్టల్ ద్వారా పంపిన సందేశాన్ని, జాతీయ పతాకాన్ని కాగజ్‌నగర్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ ఎమ్మెల్యే హరీష్‌బాబుకు, ఎంపీ గెడం నగేష్‌కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన నాయకులను, వీరులను స్మరిస్తూ దేశ ఐక్యత కోసం ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని కాగజ్‌నగర్ పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు బుధవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 'తల్లిదండ్రులు ప్రత్యక్షదైవాలు-వారి కంట కన్నీరు రానివ్వద్దు' అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీలలో పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఎఎస్ఆర్ మూర్తి, నారాయణ, రమణయ్య, నాగేశ్వర్‌రావు, కోటేశ్వర్‌రావు, చిలుక లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్ సీఐ బదిలీ

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ రూరల్ సీఐ అల్లం రాంబాబు బదిలీ అయ్యారు. ఈ మేరకు మల్టీజోన్-1 ఐజీ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అల్లం రాంబాబు మల్టీ జోన్ -1 కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆయన స్థానంలో రామగుండం కమిషనరేట్‌లో వీఆర్‌లో ఉన్న కె శ్రీనివాస్‌రావును నియమిస్తూ ఉత్వర్వులు జారీ అయ్యాయి.